విద్యార్థులే స్వీపర్లు

నవతెలంగాణ కౌడిపల్లి: విద్యార్థులే స్వీపర్లుగా పనిచేస్తున్న సంఘటన మండల కేంద్రమైన కౌడిపల్లిలోని బాలుర గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో కొనసాగుతోంది. గురువారం వర్షం పడడంతో తరగతి గదుల ముందు చెత్తాచెదారం, నిల్వ నీటిని తొలగించారు. ప్రతిరోజు క్లాస్ రూమ్ లో వర్షపు నీరు చేరడంతో చదువుపై దృష్టి సారించలేకపోతున్నామని విద్యార్థులు అంటున్నారు. గురుకులంలో విద్యార్థులతో పనులు చేయిస్తుండటంతో తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. వర్షాల కారణంగా వర్షపు నీరు చేరి దోమలు వృద్ధి చెందుతున్నాయని విద్యార్థులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



ఊపిరితిత్తులలో నీరు, చీము తొలగింపు

నవ తెలంగాణ - సిద్దిపేట: అత్యాధునిక వీడియో విధానం (తోరకోస్కోపీ) ద్వారా ఓ మహిళ ఊపిరితిత్తులలో చేరిన నీరు, చీము తొలగించినట్లు పల్మోనాలజిస్టు, ఎం డి నరేంద్ర కుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ హైదరాబాదుకు చెందిన ఓ స్త్రీ కి 15 రోజుల నుండి కుడివైపు ఛాతినొప్పి, దమ్ము వచ్చిందని తెలిపారు. హైదరాబాదులోని కొన్ని ప్రైవేట్ ఆస్పత్రిలో చూపించిప్పటికీ నయం కాలేదని, సిద్దిపేటలో తన ఆసుపత్రి గురించి తెలుసుకొని ఇక్కడికి చికిత్స కోసం వచ్చారని తెలిపారు. తోరకోస్కోపీ ద్వారా గడ్డలు, చీమును తొలగించినట్లు తెలిపారు. తక్కువ ఖర్చుతో చికిత్స చేసినందుకు రోగి బంధువులు సంతోషంగా ఉన్నారని తెలిపారు.

అంతా కల్తీ!



- పర్యవేక్షణ గాలికి
- తనిఖీలు మొక్కుబడి
- కల్తీ ఆహారంతో ప్రజలు అనారోగ్యంపాలు
- హెూటళ్లు, దాబాల్లో నిల్వ మాంసం, చికెన్ వంటకాలు
- వీధుల్లో తినుబండారాలు
- కిరాణాల్లో నూనెలు, పప్పుల కల్తీ
- నాలుగు జిల్లాలకు ఒకే ఒక అధికారి

ఆహార పదార్థాలు, నిత్యవసరాల్లో నాణ్యత ప్రశ్నార్థమైంది. వీధుల్లో తినుబండారాల విక్రయాలు ధుమ్మూధూళీతో కలుషితమవుతున్నాయి. హెూటళ్లు, దాబాల్లో నిల్వ ఉన్న తడిసిన పిండి, మటన్, చికెన్, చేపల వవటకాలు పెడుతున్నారు. కిరాణాల్లో నూనెలు, పప్పులు కల్తీ చేస్తున్నారు. ఆసుపత్రులు, హాస్టళ్లల్లో ఆహారం, నీటి కలుషితం వల్ల తరచూ అస్వస్తతకు గురవుతున్నారు. ఆయా కంపెనీలు నాణ్యత లేని వాటర్‌ను బాటిల్స్, వాటర్ టిన్స్ విక్రయిస్తూ ఇష్టారాజ్యంగా వ్యాపారం చేస్తున్నాయి. సమోసా, పానీపూరీ, ఇడ్లీవడ, మిర్చి, పండ్ల విక్రయాల్లోనూ పరిశుభ్రత పాటించడంలేదు.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

వీధుల్లో విక్రయించే తినుబండారాలు కలుషితమవుతున్నాయి. సంగారెడ్డి, పటాన్‌చెరు, జహీరాబాద్, సదాశివపేట, అందోల్, నారాయణఖేడ్, గజ్వేల్, సిద్దిపేట, దుబ్బాక, హుస్నాబాద్, చేర్యాల, నర్సాపూర్, తూప్రాన్, మెదక్ వంటి పట్టణాల్లో వీధుల్లోనే తినుబండారాలను విక్రయిస్తున్నారు. ఇడ్లీ, పూరి, వడ వంటి టిఫెన్ సెంటర్స్ వెలిశాయి. టిఫిన్స్ తయారీలో వాడే పిండితో పాటు నూనెలు కల్తీ జరుగుతుంది. ఫామాంయల్, ఇతర ప్రమాదకరమైన నూనెల్ని వంటల్లో ఉపయోగిస్తున్నారు. గోదుమ, మైద పిండిలో కూడా వేరు పిండిని కలుపుతున్నారు. మిర్చి, గారె, పునుగులు, ఎగ్‌బొండా తయారీలో కూడా నాసిరకం నూనెను ఉపయోగిస్తున్నారు. వాడిన నూనెనే తిరిగి వాడడం వల్ల క్యాన్సర్ లాంటి ప్రమాదకర రోగాల పాలవుతున్నారని వైద్యులు చెబుతున్నారు. పానీపూరి తయారీలో రక్షిత మంచినీటిని వాడట్లేదని అనేక చోట్ల పట్టుబడ్డాయి. వర్షాకాలంలో అపరిశుభ్రమైన నీటితో పానీ పూరి తయారు చేస్తున్నందున వాటిని తినుకూడదని వైద్యులు చెబుతు న్నారు. పిల్లలు, పెద్దలు రుచి కోసం ఎగబడి తింటున్నారని వ్యాపారులు యదేచ్ఛగా కల్తీ చేస్తున్నారు. పండ వ్యాపారులు సైతం పాకానికి రావడంతో రసాయన పౌడర్లను వేస్తున్నారు. దీని వల్ల కాన్సర్ వచ్చే ప్రమాదముంది. వీధుల్లో ఏలాంటి కప్పుల్లేకుండా పండ్లను పెట్టి విక్రయిస్తున్నారు. వాటిపై దుమ్ముధూలి, వర్షపు నీరు పడి కలుషితమవుతున్నాయి.



హెూటళ్లు, దాబాలు, పాస్ట్‌పుడ్ సెంటర్లలో కల్తీ

సంగారెడ్డి, సిద్దిపేట, పటాన్‌చెరు, జహీరాబాద్, గజ్వేల్, మెదక్‌తో పాటు ఇతర ప్రాంతాల్లోనూ పెద్ద పెద్ద హెూటళ్లున్నాయి. సంగారెడ్డి జిల్లాలోని రెండు ముఖ్యమైన జాతీయ రహదారులతో పాటు రాష్ట్ర రహదారుల వెంట హెూటళ్లు, దాబాలున్నాయి. వీటిల్లో బిర్యానీలో ఉపయోగించే చికెన్, మటన్, చేపలు, రొయ్యల్ని నిల్వ చేసి వంటకాలు చేస్తున్నారు. ఏ రోజుకు ఆ రోజు తెచ్చిన ప్రెస్ చికెన్, మటన్, చేపలు కాకుండా ఫ్రిజ్‌లో పెట్టినవి వాడుతున్నారు. దీంతో ప్రజలు అనారోగ్యం పాలవుతు న్నారు. వంటల్లో వాడే కూరగాయలు, నూనెలు, పిండి, మాంసం రెండు మూడు రోజులైనా వాటిని వినియోగదారులకు వడ్డిస్తూ జేబులు నింపుకుంటున్నారు.



ఇటీవల జహీరాబాద్, సదాశివపేటలోని రెండు హెూటళ్లల్లో కల్తీ బిర్యానీ తిని పదుల సంఖ్యలో అస్వస్థతకు గురయ్యారు. మొక్కుబడి దాడిలు చేసి కేసులు పెట్టారు. పట్టణ, మండల కేంద్రాల్లో పాస్ట్‌పుడ్ సెంటర్లు వెలిశాయి. ఎగ్‌ఫ్రైడ్ రైస్, చికెన్ మంచూరియా, ఎగ్ నుడిల్స్ తయారీలో నకిలీ నూనెలు, రసాయనాలు, మసాలా పౌడర్లు వాడుతున్నారు. ఆహార పదార్థాలు అపరిశుభ్రమైనవిగా ఉంటున్నాయి. వాటిల్లో వాడే కాబేజీ, క్యారెట్, మిర్చి, కొతిమీర వంటి పాసిపోయినవే వాడుతున్నారు.

కిరాణాల్లో నూనెల, పప్పులు

కిరాణం షాపుల్లోనూ సెకండ్ క్యాలిటీ వస్తువుల్ని వినియోగదారులకు అండగడుతున్నారు. బ్రాండెడ్ కంపెనీలకు చెందిన నూనెలు, సబ్బులతో పాటు పప్పులు, పిండి ఇతర నిత్యవసరాలు నకిలీవి విక్రయిస్తున్నారు. మాస్ ఏరియాల్లో కల్తీ దందా ఎక్కువగా జరుగుతోంది. పట్టణాల్లోని మురికివాడలు, కాలనీలు, గ్రామాల్లోని అన్ని షాపుల్లోనూ కల్తీ సరుకులే అమ్ముతున్నారు. చక్కర, చాపత్తిలో వేరే పౌడర్ కలుపుతున్నారు. పప్పుల్లో వేరే నాసిరకం పప్పు కలుస్తుంది. బియ్యంలో నూకలు, రాళ్ల కలుపుతున్న పరిస్థితి ఉంది. హెూటళ్లు, దాబాలు, హాస్టళ్ల వంటి వాటికి పెద్ద ఎత్తున సరుకులు తీసుకెళ్తారు. సమూహంగా ఉండే వాళ్లకు వండిపెడుతున్నందున వాటిల్లో నకిలీ, కల్తీ వాటిని చేర్చి విక్రయిస్తున్నారు. పేదలు, వలస జీవులు ఉన్నంతలో సరుకుల్ని కొనుకునేందుకు వస్తున్నందున వారికి నకిలీ సరుల్ని అండగడుతున్నారు.

కల్తీ వాటర్ దందా

ఉమ్మడి మెదక్ జిల్లాలో వాటర్ కంపెనీలు అధికంగా ఉన్నాయి. సంగారెడ్డి, పటాన్‌చెరు ప్రాంతంలో పదుల సంఖ్యలో వాటర్ కంపెనీలున్నాయి. లీటర్, అరలీటర్ సైజ్ వాటర్ బాటిళ్లల్లో వాటర్ విక్రయిస్తున్నారు. క్లోరినేషన్‌తో పిల్టర్ చేసిన రక్షిత మంచినీటి విక్రయిం చాల్సిన కంపెనీలు డిమాండ్ ఉందనే పేరుతో నాణ్యతా ప్రమాణాలు పాటించడంలేదు. వేసవిలో జోరుగా వాటర్ వ్యాపారం సాగుతోంది.

పెళ్లిళ్లు, శుభ కార్యా లు, సభలకు పెద్ద ఎత్తున వాటర్ బాటిళ్ల వాడుతు న్నారు. హెూటళ్లు, కిరాణం, స్వీట్ హౌస్‌లు, బ స్టాండ్లు అన్ని చోట్ల వాటర్ బాటిళ్ల నీళ్లు అమ్ముతు న్నారు. కిన్లీ, టాటా, బ్రిసలరీ, అక్వ్యాప్రెస్ వంటి కంపెనీల బ్రాండ్ల మాదిరే వాటర్ బాటిళ్ల తయారు చేసి అమ్ముతున్నారు. వాటర్ ప్లాంట్లలో నీటి శుద్ధిలో ప్రమాణాలు పాటించడంలేదు. నాణ్యతలేని నీరు తాగడంతో అనారోగ్యం పాలవుతున్నారు.

పర్యవేక్షణ గాలికి

ఆహార పదార్థాల కల్తీ, నాణ్యతా లోపాల్ని అరికట్టాల్సిన ఆహార తనిఖీ అధికారి పర్యవేక్షణ గాలికి వదిలేశారు. మెదక్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలకు ఒక్కరే అధికారి ఉన్నారు. జిల్లాలేర్పడిన తర్వాత ఫుడ్ ఇన్స్పెక్టర్లను నియమించలేదు. ఉన్న ఒకదిరద్దరికే రాష్ట్రమంతటా బాధ్యత ఇచ్చారు. దీంతో వ్యాపారాల సంస్థలు, హెూటళ్లు, దాబాలు, కిరాణం షాపులు, వాటర్ ప్లాంట్ల తనిఖీలు అరకొరగానే సాగుతున్నాయి. జిల్లా అధికారి ధర్మేందర్ మాట్లాడుతూ తరచూ దాడులు చేస్తున్నామన్నారు. పలువురిపై కేసులు పెట్టినట్లు తెలిపాలి.



రైతన్న జర పైలం

- పొలాల్లో పొంచి ఉన్న ముప్పు
- కరెంటు, పాము కాటుకు నేలరాలుతున్న అన్నదాతలు
- జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్న అధికారులు

నవతెలంగాణ-మెదక్

ఆరుగాలం కష్టపడి పంటలను సాగుచేసే రైతన్నలకు వ్యవసాయ పొలాలే యమపాశాలవుతున్నాయి. చిన్నపాటి అజాగ్రత్త కారణంగా దేశానికి అన్నంపెట్టే అన్నదాతలు పచ్చటి పంట పొలాల్లోనే ప్రాణాలను కోల్పోతున్నారు. ఓ వైపు కరెంటు మరో వైపు విషపురుగుల కాటుతో పాటు మందుల పిచికారి సమయాల్లో రైతులు ప్రమాదాల భారిన పడుతున్నారు. జిల్లాలో ఇటీవల చోటుచేసుకున్న సంఘటనలే ఇందుకు నిదర్శనంగా చెప్పవచ్చు. వ్యవసాయ పొలాల్లో రైతులు, కూలీలు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై నవతెలంగాణ ప్రత్యేక కథనం.. మెదక్ జిల్లాలో 21 మండలాలు, 469 గ్రామపంచాయతీలు ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా 2.30 లక్షల ఎకరాలు ఉండగా, 1.40 లక్షల రైతులు వ్యవసాయం పై ఆధారపడి జీవిస్తున్నారు. ప్రతి ఏటా వ్యవసాయ పొలాల్లో విద్యుత్ షాక్‌తో సుమారుగా 20 నుంచి 30 మంది రైతులు చనిపోతున్నారు. అదేవిధంగా వ్యవసాయ పొలాల్లో పాము కాటుకు గురై ఏటా పదుల సంఖ్యలో రైతులు మృత్యువాత పడుతున్నారు. పంటకు మందుల పిచికారి సమయంలో అవగాహన లేమితో కొందరు రైతులు అస్వస్థతకు గురైన సందర్భాలు ఉన్నాయి.

పొలాల్లో పొంచివున్న ప్రమాదాలు

వర్షాలు కురియడంతో వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యో రైతులు, వ్యవసాయ కూలీలు అనుకోని పరిస్థితుల్లో ప్రమాదాల బారిన పడుతుండటం కలవరపెట్టే అంశంగా మారింది. విద్యుత్ మరమ్మత్తులు, విషపురుగులు, మందుల పిచికారీ తదితర పనులను చేస్తున్న క్రమంలో జాగ్రత్తలు పాటించకపోవడం వల్లే ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో వ్యవసాయ పనుల్లో రైతులు చిన్నపాటి జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాల భారిన పడకుండా ఉండవచ్చని అధికారులు సూచిస్తున్నారు.

విష పురుగులతో అప్రమత్తంగా ఉండాలి

- తొలకరి చినుకులతో పచ్చికబయళ్ల పెరగడం వల్ల విష పురుగులు పొలాల్లో సంచరిస్తుంటాయి.
- ప్రధానంగా పాములు పొలాల్లో, చెట్ల పొదల్లో కప్పలు, ఎలుకలం తిరుగుతూ ఉంటాయి.
- వ్యవసాయ పనుల్లో ఉన్నప్పుడు రైతులు అప్రమత్తంగా ఉండాలి. ఏమైనా గాయం జరిగితే నిర్లక్ష్యం వహించకుండా వైద్యులను సంప్రదించాలి.
- పాము కాటు వేసిన చోట రెండు లేదా నాలుగు కామా ఆకారపు గుర్తులు కనిపిస్తాయి. కాళ్లు, చేతుల పని చేయక పోవడం, మాట ఆగిపోవడం, నాలుక రుచిని కోల్పోవడం, కండ్లు మూతలు పడతాయి.
- ఈ సమయంలో దగ్గరలోని ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్య చికిత్స పొందాలి.
- రాత్రి వేళలో పొలాల వద్దకు వెళ్లే రైతులు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలి. టెస్టర్, టార్చిలైటు తీసుకొని కాళ్లకు చెప్పులు వేసుకొని శబ్దం చేస్తూ వెళ్లాలి.

కరెంట్ విషయంలో నిర్లక్ష్యం తగదు

- వ్యవసాయ పొలాల్లోని మోటార్‌లలో వర్షపు నీరు చేరడం వల్ల సమస్యలు తలెత్తడంతో రైతులు ఎలాంటి జాగ్రత్తలు పాటించకుండానే మరమ్మత్తులు చేసే క్రమంలో విద్యుత్‌షాక్‌కు గురవుతుంటారు.
- బోరు మోటార్ బోర్డులో స్టార్టర్లు వర్షానికి తడవకుండా ప్లాస్టిక్ డబ్బాలు అమర్చుకోవాలి.
- మోటార్లను ఆన్‌ఆఫ్ చేసే సమయంలో రైతులు చేతులకు తడిలేకుండా చూసుకోవాలి.
- విద్యుత్ స్తంభం నుంచి మీటరు బోర్డుకు ఇచ్చే సర్వీస్ వైర్ తెగినవి, అతుకులు లేకుండా ఉండాలి. తెగిన తీగల వల్ల ఎక్కువ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.
- విద్యుత్ సరఫరా జరిగే విద్యుత్ తీగలకు, వస్తువులకు దూరంగా ఉండాలి.
- విద్యుత్ పనులను టెస్టర్‌తో పరీక్షించిన తరువాతే మరమ్మత్తులు చేయాలి.
- పంట రక్షణ కోసం రైతులు ఇనుప కంచె కు కరెంట్ వేసి మర్చిపోతే ప్రమాదాలు సంభవిస్తున్నాయి.

పురుగుల మందు పిచికారీలో జాగ్రత్తలు తప్పని సరి

- పురుగుల మందు డబ్బా మూతలను నోటితో తీయకూడదు. మందును చేతితో చల్లకూడదు.
- పంటలకు చీడపీడలు ఆశించకుండా ఉండేందుకు క్రిమిసంహారక మందులను కేవలం స్ప్రే డబ్బాల ద్వారానే పిచికారి చేయాలి.
- పంటలకు మందులను పిచికారి చేసే సమయంలో తప్పనిసరిగా ముఖానికి మాస్క్, చేతులకు గ్లౌజ్‌లు, తలకు రుమాలును ధరించాలి.
- మందులను పిచికారీ చేసిన తర్వాత వెంటనే సబ్బుతో చేతులను శుభ్రంగా కడుక్కోవాలి. ఇంటికి వెళ్లి స్నానం చేసిన తర్వాతే భోజనం చేయాలి.

జాగ్రత్తలు పాటించాలి



వ్యవసాయ పనులు చేసే రైతులు, కూలీలు తగు జాగ్రత్తలు పాటించాలి. వానాకాలం సీజన్ కావడంతో వలన పంట పొలాల్లో చల్లదనానికి విషపురులు సంచరించే అవకాశాలున్నాయి. రైతులు శబ్దం చేస్తూ పనులు చేసుకోవాలి. పంటకు మందులను పిచికారి చేసే సమయంలో రైతులు తప్పనిసరిగా ముఖానికి మాస్క్, చేతులకు గ్లౌజ్‌లు ధరించాలి. చిన్నపాటి జాగ్రత్తలు తీసుకోవడం వల్ల ప్రమాదాల బారిన పడకుండా ఉండే అవకాశం ఉంటుంది.

- ఆశా కుమారి, మెదక్ జిల్లా వ్యవసాయ అధికారిని

రైతులు అప్రమత్తంగా ఉండాలి



వర్షాలు విస్తారంగా కురుస్తుండటంతో వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన రైతులు అధికారుల సలహాలు, సూచనలు తీసుకొని జాగ్రత్తలు పాటించాలి. బోరు మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. విద్యుత్ మరమ్మతుల సమయంలో రైతులు సంబంధిత అధికారులు, నిపుణుల సహాయం తీసుకోవాలి. వ్యవసాయ పనులు చేస్తున్న క్రమంలో విష పురుగులు, మందుల పిచికారి విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. చిన్నపాటి జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తంగా వ్యవహరించడం వల్ల ప్రమాదాలను అధిగమించవచ్చు.

- రాజర్షి షా, మెదక్ జిల్లా కలెక్టర్

భారీ వర్షానికి తెగిన జాతీయ రహదారి





నవతెలంగాణ-చేర్యాల

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి చేర్యాల మండలంలోని వీరన్న పేట స్టేజీ వద్ద జాతీయ రహదారి 365బీపై నిర్మాణంలో ఉన్న కల్వర్టు తెగిపోవడంతో జనగామ-సిద్దిపేట జిల్లాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. మండల వ్యాప్తంగా 22 ఇండ్ల తోపాటు చుంచన కోట, ఆకునూరు గ్రామాలలో వాటర్ ట్యాంకులు కూడా దెబ్బతిన్నట్లు చేర్యాల తహసిల్దార్ ఎస్.కె. ఆరిఫా తెలిపారు. కడవెరుగు-పోతిరెడ్డిపల్లి, ముస్త్యాల- మద్దూరు, చేర్యాల-తాడూరు క్రాస్ రోడ్ల మధ్య వాగులు ఉధృతంగా ప్రవహిస్తునడంతో పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయి. ఆయా ప్రాంతాల వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. చేర్యాల పట్టణంలోని కొత్త బస్టాండ్ లోకి భారీగా వరద నీరు చేరడంతో ఆ నీరు బయటకు వెళ్లే కల్వర్టు పూర్తిగా మూసుకు పోవడంతో జాతీయ రహదారిపై నుండి వర్షపు నీరు ప్రవహిస్తుంది. గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి చేర్యాల మండల వ్యాప్తంగా చెరువులు మత్తడి దూకుతున్నాయి.

నవతెలంగాణ-నార్సింగి: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు నార్సింగి మండలంలోని చెరువులు, కుంటలు, వాగులు పొంగి పొర్లతున్నాయి, అలుగులు పారుతున్నాయి. ఆలస్యంగా మొదలైన వర్షాల వల్ల రైతులు, ప్రజలు ఆందోళన చెందుతున్న తరుణంలో వర్షాలు మొదలవ్వడం తో అందరూ సంతోషించారు. అలా మొదలైన వర్షాలు భారీగా కురుస్తుండడంతో నష్టం కూడా బాగానే జరుగుతుంది. చెరువులకు దగ్గరగా ఉన్న పొలాలు నీట మునిగిపోయాయి. మండలం లో నేటికీ అధిక శాతం పెంకుటిల్లు ఉండడం, అవి పాత బడిపోవడం తో ఏకధాటిగా కురుస్తున్న వర్షాల వల్ల కూలి పోతున్నాయి. నార్సింగి పట్టణం లో 5వ వార్డులో ఎండీ ఖలిలుర్ రహ్మాన్, తబస్సుమ్ బేగం కి చెందిన రెండు ఇల్లు పాక్షికంగా కూలిపోయాయి. శేరిపల్లి గ్రామంలో అయ్యవారి భాగ్య ఇల్లు పూర్తిగా, చేప్యాల పెంటమ్మ ఇల్లు పాక్షికంగా కూలాయి. నర్సంపల్లి గ్రామం 3వ వార్డ్ కు చెందిన బోయిని ఎల్లవ్వ పూర్తిగా దెబ్బతిన్నది.

నవతెలంగాణ- కొల్చారం : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు ఉప్పొంగుతున్నాయి. బుదవారం అర్ధరాత్రి నుంచి కురుస్తున్న వర్షాలతో కొల్చారం మండలంలోని వనదుర్గా ప్రాజెక్టు తోపాటు పోతంశేట్టిపల్లి చౌరస్తా జాతీయ రహదారి నుంచి పోతంశేట్టిపల్లి గ్రామానికి వెళ్ళే జూలగుట్ల వాగు నుంచి వరద నీరు ప్రవహిం చడంతో గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి. కొంగోడు, జానకంపల్లి వాగు ప్రవహిస్తుండటంతో అక్కడ కూడా రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే వనదుర్గా ప్రాజెక్టు వద్ద వరద ఉధృతంగా ప్రవహిస్తుండటంతో అటువైపు ఎవరూ వెళ్లకుండా కొల్చారం ఎస్సై శ్రీనివాస్ గౌడ్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రమాద ఘంటికల విషయాలను తెలుసుకున్న మండల అధికార యంత్రాంగం ప్రమాద స్థలాల వద్దకు చేరు కొని వాహనాలు, ప్రజలను ఎక్కడికక్కడే నిలిపివేసి అప్రమత్తం చేశారు. వరద నీరు తగ్గేంత వరకు ప్రజలు ఎక్కడికి వెళ్లకూడదని తెలిపారు. అలాగే గత వారం రోజులుగా వరుసగా కురుస్తున్న వర్షాలతో మంజీరా పరీ వాహక గ్రామాల ప్రజలు అప్రమత్తం గా ఉండాలని సూచించారు. అదే విధంగా యువకులు సెల్ఫీ ఫోటోల కోసం ప్రమాద ఘంటికల వద్దకు వెళ్లకూ డదన్నారు. అకాల వర్షాల కారణంగా ఏమైనా ఇబ్బందులు ఉంటే డయల్ 100కు ఫోన్ చేసి పోలీసుల సహాయం తీసుకోవాలని కోరారు.

















నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్ : మూడు రోజులుగా ఎడ తెరుపులేకుండ హుస్నాబాద్ లో భారీ వర్షం కురుస్తోంది. భారీ వర్షాలతో హుస్నాబాద్ లో రోడ్లన్నీ జలమయమయ్యాయి. పట్టణంలోని పలు దుకాణాలలోకి నీరు చేరుకుంది. దీంతో వాహనదారులు షాప్ ల యజమానులు ఇబ్బంది పడుతున్నారు. రోడ్లన్ని జలమయం కావడంతో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న మున్సిపల్ సిబ్బందితో కలిసి హుస్నాబాద్ పట్టణంలో ప్రత్యేక చర్యలు చేపట్టారు. హుస్నాబాద్ పట్టణంలో ఎల్లమ్మ చెరువు మత్తడిని, మెయిన్ రోడ్ లో గల దుకాణదారుల నివాసాలను, పట్టణంలోని వార్డులలో కూలిపోయిన ఇండ్లు, శిథిలమైన ఇండ్లను మున్సిపల్ చైర్మన్ పరిశీలించారు. భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. హుస్నాబాద్ పట్టణంలో ప్రభుత్వ బాలుర పాఠశాలలో పునరావాస కేంద్రం ఏర్పాటు చేసి అవసరమైన వారికి సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఐలేని అనిత రెడ్డి, కమిషనర్ రాజశేఖర్ పాల్గొన్నారు. మూడు రోజుల్లో కురుస్తున్న భారీ వర్షాలతో చెరువులు, కుంటలు నిండి మత్తడులు పడటంతో వాగులు ఉప్పొంగి బ్రిడ్జిలపై వరద ప్రవాహం పోవడంతో రాకపో కలు నిలిచి పోయాయి. హుస్నాబాద్ నుండి సిద్దిపేట వెళ్ళే పందిళ్ళ గ్రామ శివారులోని బ్రిడ్జిపై, బస్వాపూర్ బ్రిడ్జి పై వరద ప్రవాహం వెళ్లడంతో సిద్దిపేటకు రాకపోకలు నిలిచిపోయాయి. ముల్కనూర్ కొత్తపల్లి శివారులో నీటి ప్రవాహం ఎక్కువ కావడంతో కరీంనగర్ కు హుస్నాబాద్ నుండి రాకపోక నిలిచిపోయాయి. హుస్నాబాద్ నుండి వరంగల్ హనుమకొండ వెళ్లే గట్ల నర్సింగాపూర్ గ్రామం వద్ద నీటి ప్రవాహం ఎక్కువ కావడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి.

నవతెలంగాణ-నంగునూరు: మండల కేంద్రమైన నంగునూరు పెద్ద చెరువు, మైసమ్మ చెరువు నిండి అలుగు పారుతున్నాయి, రెండు మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు రెండు చెరువులు నిండి ప్రవహిస్తున్నాయి. మైసమ్మ చెరువులో చేపలు ఉండటంతో మత్స్యకారులు మత్తడిపై వలలు కట్టి కాపాడుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. నీటి ప్రవాహానికి చేపలు ఎదురెక్కడంతో మత్తడి కింది భాగంలో చేపలను పట్టుకొనేందుకు పోటీ పడ్డారు.

నవ తెలంగాణ మిరు దొడ్డి : కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షానికి కూడవెల్లి వాగు పొంగిపొర్లుతోంది. అల్వాల-మెట్టు వెళ్లే రహదారిలో కూడవెల్లి వాగు రోడ్డుపై పారుతుండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. బ్రిడ్జి పైనుంచి నీరు పొంగిపొర్లడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో మిరుదొడ్డి మండలం అల్వాల - మెట్టు రహదారిని మూసివేశారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి కూడవెల్లి వాగు బ్రిడ్జి పై నుండి ప్రవహించడం తో గ్రామ సర్పంచ్ కిష్టయ్య మిరుదొడ్డి పోలీసుల ఆధ్వర్యంలో గ్రామస్తులు కలిసి రాకపోకలు బంద్ చేశారు. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. అల్వాల మెట్టు మీదుగా సిద్దిపేట వెళ్లే వాహనదారులు ఈ రహదారి నుంచి ప్రయాణం చేయవద్దని పోలీసులు సూచించారు.

నవతెలంగాణ జగదేవపూర్: జగదేవపూర్ మండలంలోని బస్వాపూర్ మునిగడప మధ్య వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా రాకపోకలు బంద్ చేసినట్లు సర్పంచ్ అలెటి మమతాఇంద్రసేనరెడ్డి, కార్యదర్శి ప్రశాంత్ తెలిపారు. ఈ రోడ్డులో వెళ్లాల్సిన వారు వట్టిపల్లి మీదుగా వెళ్లాలని తెలిపారు. రెండు గ్రామ మధ్య గల నెరేళ్లపల్లి చెరువు పూర్తిగా నిండి మత్తడి నీరు ఎక్కువ పరుతున్నందున రాకపోకలు సాగవు అని తెలిపారు. ఎవరు కూడా ఈ రోడ్డు మార్గంలో రావద్దు అన్నారు. ఈ మార్గాన్ని మూసి వేస్తున్నట్లు తెలిపారు.

నవతెలంగాణ-బెజ్జంకి: మండలంలో వర్షాలు ఎడతెరిపివ్వకుండా కురుస్తున్నాయి. గురువారం మండలంలో సుమారు 11 సెం.మీ వర్షపాతం నమోదైంది. చెరువులు, కుంటలు పూర్తి స్థాయి నీటిమట్టానికి చేరుకుని మత్తడి దూకుతున్నాయి. వాగులు ఉరకలేస్తున్నాయి. కొన్నిచోట్ల వరద నీటితో పంట పొలాలు చెరువులను తలపిస్తూ నీట మునిగాయి. ప్రధాన రోడ్లపై వరద నీరు ఉధృతంగా పొంగిపొర్లుతుండడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అధికారులు,పోలీసులు అప్రమత్తమై గ్రామాలను, ప్రమాదకర రోడ్లను, వర్షానికి కూలిన ఇండ్లను తహసీల్దార్ విజయ ప్రకాశ్‌రావు, ఎంపీడీఓ ఓబులేసు, ఎంపీఓ విష్ణు వర్ధన్ క్షేత్ర స్థాయిలో సందర్శించి సమీక్షించారు. ప్రభుత్వాదేశాల ప్రకారం ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తోటపల్లి ఆన్ లైన్ రిజార్వయర్,మండల కేంద్రంలోని ఊర చెరువు,జంగాల చెరువు మత్తడి పడుతుండడంతో మత్స్యకారులు చేపలు పడుతున్నారు. లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన తాడిచెట్టి రమేశ్ పురాతన ఇల్లు వర్షానికి కూలిపోయి అసరాగా నిర్మించుకున్న రెకుల ఇల్లుపై పడడంతో ఒక వైపు ఇంటి గోడ ధ్వంసమైంది. పోతారం గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామంలోని రెడ్డికుంట పల్లిలో కట్ట లచ్చవ్వ ఇంటి పైకప్పు కూలిపోవడంతో సర్పంచ్ జెరిపోతుల రజిత సందర్శించి పరిశీలించారు.

కల్లేపల్లి గ్రామంలో గైని విజయ, దండవేని రాజయ్య ఇండ్ల పైకప్పు కూలిపోయాయి. మండల పరిధిలోని బెజ్జంకి క్రాసింగ్ గ్రామ శివారులోని బెజ్జంకి ప్రధాన రోడ్డుపై ఈదుల వాగు వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ఎస్ఐ ప్రవీన్ రాజు సిబ్బందితో కలిసి పర్యవేక్షించారు. అత్యవసర ప్రయాణీకులకు సర్పంచ్ టేకు తిరుపతి స్వయాన ట్రాక్టర్ ద్వారా ప్రయాణీకులను చేరవేస్తూ దాతృత్వం చాటారు.

అధికారులు, ప్రజాప్రతినిధులు అప్రమత్తంగా ఉండాలి

మంత్రి హరీశ్‌రావు

నవ తెలంగాణ - సిద్దిపేట

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు అప్రమత్తంగా ఉండాలని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు సూచించారు. జిల్లాలవారీగా పరిస్థితులపై ప్రతినిధులు, కలెక్టర్లు, అధికారులతో గురువారం మంత్రి హరీశ్‌రావు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. సీఎం కేసీఆర్ రాష్ట్ర వ్యాప్త పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అత్యవసర, అవసరమైన ఆదేశాల జారీ చేస్తున్నారని తెలిపారు. వాటిని అనుసరిస్తూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, ఎస్పీలు, ఇంజినీర్లు, అధికారులతో మంత్రి హరీశ్ రావు టెలి కాన్ఫరెన్స్ గురువారం నిర్వహించారు. లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రాజెక్టులు, చెరువులు పరిస్థితి ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. వరద, వర్షం నీటికి రహదార్లు చెడిపోవడం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలిగే అవకాశం ఉంటుందని, అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. నిరంతర వానలకు గోడలు బాగా తడిచి ఉంటాయని, శిథిలావస్థలో ఉన్న ఇళ్ల నుంచి ప్రజల్ని తరలించి తాత్కాలిక క్యాంపులు, పునరావాస చర్యలు ఏర్పాటు చేయాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. చెరువులు నిండి ఉన్నందున మత్స్యకారులు ఎవరు వెళ్లకుండా చూడాలని, మెదక్ జిల్లా పాపన్నపేట ఏడుపాయల వద్ద వరద ఉధృతి పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా మానిటరింగ్ చేయాలని సూచించారు. మెదక్ 157, సిద్దిపేట 257, సంగారెడ్డి 227 ఇల్లు పాక్షికంగా కూలిన నేపథ్యంలో వారికి అండగా నిలవాలని ఆదేశించారు. ప్రభుత్వం తరుపున ఆర్థిక సాయం అందించాలని ఆయా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో ఉంటూ, ఎప్పటికప్పుడు పరిస్థితులు తెల్సుకుంటూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. సిద్దిపేటలో 660 చెరువులు పూర్తిగా నిండిన నేపథ్యంలో అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని చెప్పారు. అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఎలాంటి ప్రాణాష్టం జరగకుండా చూడాలని ఆదేశించారు.

నిజాం పాలనకు నిలువుటద్దం కేసీఆర్

గజ్వేల్‌లో పర్యటించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

తప్పుడు పనులు చేసిన వారిని వదిలి అమాయకులపై అక్రమ కేసులు బనాయించడం బీఆర్ఎస్ ప్రభుత్వానికి కొత్తేమి కాదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గురువారం గజ్వేల్ మున్సిపాలిటీలో ఆయన పర్యటించారు. అనంతరం శివాజీ విగ్రహ వద్ద జరిగిన ఘటనలో జైలుకు వెళ్లి వచ్చిన నాయకులను ఆయన పరామర్శించారు. శివాజీ, అంబేద్కర్ విగ్రహాలకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు పులమలమాలలు వేసి నివాళులర్పించారు. ఇటీవల గజ్వేల్లో చెలరేగిన అల్లర్లలో జైలుకెళ్లిన బాధితుల ఇంటికెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ తప్పు చేస్తున్నావని ఎదిరించిన అమాయకులపై అక్రమ కేసులు బనాయించడం ఎంతవరకు సమంజసమన్నారు. దమ్ముంటే మీ పార్టీలోని అక్రమార్కులను జైల్లో పెట్టండని సవాల్ విసిరారు. శివాజీ విగ్రహం వద్ద హిందువులను కించపరిచేలా తప్పుడు పనులు చేయడాన్ని భాజపా పక్షాన ఖండిస్తున్నామన్నారు. పోలీస్ కేసులు ఒక వర్గానికి కొమ్ము కాసే విధంగా ఉన్నాయని తెలిపారు. హిందువులు లేకున్నా.. మజ్లీస్ పార్టీ మద్దతు ఉంటే చాలని బీఆర్ఎస్ భావిస్తోందన్నారు. రాష్ట్రంలో మహిళలపై వేధింపులు చేసే బీఆర్ఎస్ నాయకుల మీద కేసులు ఉండవన్నారు. రఘునందన్‌రావు మాట్లాడుతూ కంప్లైంట్ ఇచ్చిన వెంటనే తప్పు చేసిన వ్యక్తిని రిమాండ్ చేస్తే ఈ పరిస్థితి ఉండేది కాదన్నారు. ముఖ్యమంత్రి మెప్పుకోసమే పోలీసులు కేసులు నమోదు చేశారని చెప్పారు. బిజెపి నాయకులు గురువారెడ్డి, జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు నలగామ శ్రీనివాస్, కొప్పెర ప్రసాద్ రావు, ఎల్లురామిరెడ్డి, కుడికాల రాములు, నందన్ గౌడ్, బింగి స్వామి, సురేష్, మహిపాల్ యాదవ్ తదితరులు ఉన్నారు.



జాబ్‌మేళాకు రావాలని చింత ప్రభాకర్‌కు ఆహ్వానం



నవతెలంగాణ- సదాశివపేట

సంగారెడ్డిలో ఈ నెల 31న ఆత్మకూర్ నాగేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరగబోయే మెగా జాబ్ మేళా కార్యక్రమానికి సంగారెడ్డి మాజీ శాసనసభ్యులు, టీ.స్.హెచ్ .డి .సి చైర్మన్ చింతా ప్రభాకర్‌ను బీఆర్ఎస్ సంగారెడ్డి నియోజకవర్గం సీనియర్ నాయకులు ఆత్మకూర్ నాగేష్ ఆహ్వానించారు. సంగారెడ్డి లోని గోకుల్ కన్వెన్షన్ సెంటర్‌లో ఈ నెల 31న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందన్నారు. రిజిస్ట్రేషన్ కోసం 868683 1000కు కాల్ చేయాలన్నారు. కార్యక్రమంలో సంగారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభు గౌడ్, కంది మండల పార్టీ అధ్యక్షులు మధు సుధన్ రెడ్డి, కౌన్సిలర్ వాని శ్రీనివాస్ రావు మొదలైన వారు పాల్గొన్నారు.

ఇల్లు కూలిన బాధితులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలి



నవతెలంగాణ-హత్నూర

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఇల్లు కూలిపోయిన బాధితులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు చార్ల సందీప్ ప్రభుత్వం డిమాండ్ చేశారు. నర్సాపూర్ నియోజకవర్గంలో గత వారం నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు ఇండ్లు కూలిపోయిన బాధ్యత కుటుంబాలకు ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ముట్టడించి అర్హులైన నిరుపేదలకు కేటాయిస్తామని హెచ్చరించారు.

మా గోస వినండి



- సమస్యను పరిష్కరించండి
- వర్షంలో సైతం గ్రామపంచాయతీ కార్మికుల ధర్నా
- సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం
- సీఐటీయూ, ఏఐటీయూసీ

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గత 22 రోజులుగా సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరికి నిరసనగా గురువారం సంగారెడ్డి కలెక్టర్ ఆఫీస్ ముందు వర్షంలో సైతం కార్మికులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి సాయిలు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు వెంకటరాజ్యం మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బంది అనేక రకాల పని చేస్తూ గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్నా చాలీచాలని వేతనాలతో కుటుంబాలు గడుపుతున్న పరిస్థితిని ఉందన్నారు. వేతనాలు పెంచాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినా పరిష్కారం కాలేదన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో ఈ నెల 6 నుండి సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పరిష్కరించాల్సిందిపోయి బెదిరింపులకు పాల్పడుతోందన్నారు. కార్మికుల బాధ ప్రభుత్వానికి పట్టదా అని ప్రశ్నించారు. వెంటనే బెదిరింపులు ఆపి సమస్యను పరిష్కరించాలని, లేనిచో పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్మికులు అడుగుతున్నది గొంతెమ్మ కోరికలు కాదని జీవో 60 ప్రకారం 15600/- 19000/- 22000/-వేతనాలు ఇవ్వాలన్నారు. మల్టీపర్పస్ రద్దు చేయాలన్నారు. కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలన్నారు. ఈఎస్ఐ పీఎఫ్ గ్రాట్యుటీ గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. కారోబర్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిగా గుర్తించాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కరించకుంటే ప్రగతి భవన్ ముట్టడించడం తత్యమని హెచ్చరించారు. అనంతరం డీఆర్ఓ నగేష్‌కు వినతిపత్రం అందజేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాణిక్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అశోక్ మద్దతు తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం యాదగిరి ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సత్తయ్య దశరథ్ సిఐటియు నాయకులు బాబురావు ఏఐటీయూసీ నాయకులు శివశంకర్ కార్మికులు షబ్బీర్ కిష్టయ్య శంకర్ వెంకటయ్య మల్లేష్ సంగమేశ్వర్ లక్ష్మి శివ నాగరాజు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జిల్లాలో ప్రాణ నష్టం జరగరాదు

- అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలో కురుస్తున్న వర్షాలతో ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు ప్రణాళికతో సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అధికారులకు ఆదేశించారు. జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా కలెక్టర్ శరత్ గురువారం కలెక్టరేట్ నుంచి అన్ని శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. కురుస్తున్న అధిక వర్షాలపై ఆయా శాఖలు చేపట్టిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు రెడ్అలర్ట్ హెచ్చరిక ఉన్నందున అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మండలావారీగా అధికారులు, ప్రజాప్రతినిధులతో కూడిన వాట్సప్ గ్రూపులను ఏర్పాటు చేయాలని తెలిపారు. లోతట్టు కాలనీలు, ఏరియాలను సందర్శించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పునరావాస కేంద్రాలను ఇప్పటికే గుర్తించామన్నారు. గ్రామపంచాయతీ, మున్సిపల్, రెవెన్యూ, పోలీస్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. చెరువులు, కుంటల అలుగుల దగ్గర, వాగులు, వంకల దగ్గర జాగ్రత్తలు చేపట్టాలని, వాటర్ ఓవర్ ఫ్లో అవుతున్న రోడ్లు, కాజ్ వేలు, వంతెనల వద్ద కాషన్ బోర్డ్స్ పెట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. మంజీర, సింగుర్ డ్యామ్‌ల వద్ద గజ ఈతగాళ్లను మూడు షిఫ్ట్‌లలో పడవలతో పాటు ఏర్పాటు చేయాలని మత్స్యశాఖ అధికారికి సూచించారు. మత్స్యకారులు చేపలు పట్టడానికి వెళ్లరాదన్నారు. కరెంటు స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు, తెగిన వైర్లతో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. వైరల్ ఫీవర్స్ వస్తున్నందున వారికి వెంటనే అవసరమైన మందులను అందిస్తూ, తగిన జాగ్రత్తలు, సూచనలు ఇవ్వాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారికి సూచించారు. పంటలు మునిగిన చోట నీటిని ఏ విధంగా తీసివేయాలి? ఏ విధమైన చర్యలు తీసుకోవాలన్న వాటిపై వ్యవసాయ అధికారులు రైతులకు సూచించాలన్నారు. 24 గంటలు డ్యూటీలో అలర్ట్‌గా ఉండాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డిఆర్ఓ నగేష్, నీటిపారుదల శాఖ ఎస్ ఈ మురళీధర్, జిల్లా అధికారులు, ప్రత్యేక అధికారులు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారులు,డిఎస్ పిలు, ఎంపీడీవోలు, ఎంపీలు, తహసిల్దార్లు, ఆయా శాఖల మండల డివిజన్ స్థాయి అధికారులు,సి ఐలు,ఎస్ ఐ లు, తదితరులు పాల్గొన్నారు.

కూలీ పోయే ఇండ్లలో ఉండొద్దు

- చెరువులు, వాగుల వద్దకు వెళ్లొద్దు
- విద్యుత్ స్తంభాలతో జాగ్రత్త వహించాలి

నవతెలంగాణ-జహీరాబాద్

వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జహీరాబాద్ సీఐ బీరాజు విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జహీరాబాద్ పట్టణ సర్కిల్ పరిధిలోని ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రమాదకర ఇండ్లలో ఉండొద్దన్నారు. లోతట్టు ప్రాంతాలలో ఇండ్లలోకి వర్షపునీరు చేరకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులు, వాగుల వద్దకు వెళ్లరాదన్నారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, మోటార్లతో జాగ్రత్త వహించాలని తెలిపారు. అత్యవసరమైతే 100కు కాల్ చేయాలన్నారు.

నీట మునిగి పంటలను పరిశీలించిన కోహీర్ జెడ్పీటీసీ

నవతెలంగాణ-కోహీ

భారీగా కురుస్తున్న వర్షాలను మండలంలో నీట మునిగిన పంట పొలాలను కోహీర్ మండల జడ్పీటీసీ గరుగుబాయి రాందాస్ గురువారం పరిశీలించారు. భారీ వర్షాలకు మొక్కజొన్న, సోయా, పత్తి తదితర పంటలు నీట మునిగాయి. నారింజ పరీవాహక ప్రాంతాలను సందర్శించారు. వర్షానికి పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరానికి రూ.పది వేల చొప్పున చెల్లిస్తామని చెప్పిన పరిహారాన్ని తక్షణమే విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అశోక్, నాయకులు తహసీం, శౌకత్, జహీర్, షఫీ ఉన్నారు.

కంది పెద్ద చెరువులో పడి వ్యక్తి మృతి



నవతెలంగాణ-కంది

మండలంలోని చిద్రుప్ప గ్రామ శివార్లో గల పెద్ద చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... ఆ గ్రామానికి చెందిన కృష్ణ(30) బుధవారం గేదెలను మేపడానికి చెరువు సమీపంలోకి వెళ్లాడు. గురువారం వరకు తిరిగి ఇంటికి రాకపోవడంతో చెరువులో గాలించారు. మధ్యాహ్నం అతని మృతదేహం దొరికింది. మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు ఎస్ఐ రాజేష్‌నాయక్ తెలిపారు.

గడువు ముగిసింది.. బియ్యం రాలేదు



నవతెలంగాణ-చిన్న శంకరంపేట

గడువు ముగిసినా బియ్యం రాలేదని బాధితులు చౌక ధరల దుకాణం ఎదుట నిరసన చేపట్టారు. చిన్న శంకరంపేట మండలంలోని ఎస్, కొండాపూర్ గ్రామంలో గురువారం చౌక ధరల దుకాణం ఎదుట నిరసన చేపట్టారు. తమకు బియ్యం సకాలంలో అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం నాడు రేషన్ బియ్యం తీసుకొనుటకు ప్రభుత్వం గడువు ఇవ్వగా. గడువులోపల పదుల సంఖ్యలో లబ్ధిదారులకు రేషన్ బియ్యం అందలేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. డీలర్ సమయపాలన పాటించకుండా సకాలంలో లబ్ధిదారులకు రేషన్ బియ్యం ఇవ్వడంలేదని పలువురు ఆరోపించారు. ఇష్టారాజ్యంగా సమయం సందర్భం లేకుండా తనకిష్టం వచ్చినప్పుడు వచ్చి దుకాణం తెరిచి రేషన్ బియ్యం ఇవ్వడంతో ఈరోజు రాత్రి 8 గంటల వరకు వేచి చూసిన లబ్ధిదారులు సిగ్నల్ లేక చాలామంది లబ్ధిదారులకు టోకెన్ లభించలేదు. మా గ్రామంలో మొదటగా టోకెన్ ఇష్యు చేసి తర్వాత రేషన్ బియ్యం ఇవ్వనున్నారని తెలిపారు. దీనితో పదుల సంఖ్యలో రేషన్ బియ్యం లబ్ధిదారుల వద్ద ఒక్కొక్కరి వద్ద రెండు నుండి ఐదు టోకెన్ల వరకు నిల్వ ఉన్నాయని తెలిపారు. నెలల తరబడి నుండి రేషన్ బియ్యం టోకెన్స్ నిల్వ ఉన్నవారు ఒకేసారి వచ్చి పెద్ద మొత్తంలో బియ్యం తీసుకుపోవడంతో మిగతా వారికి బియ్యం అందడం లేదని మండి పడ్డారు. మా గ్రామ డీలర్కు పక్క గ్రామంలో కూడా రేషన్ డీలర్ షాప్ ఉండడంతో సకాలంలో మాకు రేషన్ బియ్యం అందడం లేదని బాధితులు ఆందోళన చెందుతున్నారు. కావున అధికారులు స్పందించి మా గ్రామంలో గల రేషన్ దుకాణానికి సమయపాలన పాటించే విధంగా చర్యలు చేపట్టాలని లబ్ధిదారులకు కోరుతున్నారు. రేషన్ డీలర్‌ను వివరణ కోరగా ఒక్కొక్కరి వద్ద టోకెన్లు నిల్వ ఉన్న విషయం వాస్తవమన్నారు. ఈ నెల 24న బియ్యం వచ్చిందని 27న గడువు విధించడంతో మూడు రోజులలో రేషన్ బియ్యం పంపిణీ చేయడం.. సమయం సరిపోక ఇబ్బందిగా మారిందని తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ- కొండాపూర్

మండల పరిధిలోని మునిదేవునిపల్లి గ్రామంలో అకస్మాత్తుగా బుధవారం రాత్రి మన్నె రాములు రెండు ఎద్దులు మృతి చెందాయి. ఈ విషయం తెలుసుకున్న జనహృదయనేత సతీష్ గురువారం ఉదయం ఆ కుటుంబాన్ని పరామర్శించారు. సర్పంచ్ పట్లోళ్ల అండాలు మల్లారెడ్డి చేతుల మీదిగా రూ.25 వేల చెక్కును ఆ కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో నరేష్, ఫీల్డ్ అసిస్టెంట్ గోపాల్, వార్డు మెంబర్ మల్కయ్య గ్రామ పెద్దలు, సతీష్ అభిమానులు ఉన్నారు.

వర్షానికి కూలిన ఇండ్లు







నవతెలంగాణ-పట్‌పల్లి

మండలంలోని అంబోజి బోగుడ తండాలో రెండు ఖాదిరా బాద్ లో 1.నాగులపల్లి1సర్కార్ ఖంచ లో 1. ఇటీవల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఇండ్లుదెబ్బ తిని తడిసి కుళాయి.తండ కు చెందిన సంతోష్ నాయక్.2 రాజు నాయక్. ల కుటుంబాలకు చెందిన రెండు ఇండ్ల వెనుక భాగము గురువారం తెల్లవారుజామున కుప్పకూలాయి. 12 రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఇంటి గోడల లోనికి నీరు దిగడం వల్లనే పూర్తిగా దెబ్బతినిన గోడలు ఒక్కసారిగా కూలడంతో పెద్ద శబ్దము రావడంతో నిద్రలో నుంచి మేలుకొని నా కుటుంబాలు బయటకు పరుగులు తీశారు. నానిన గోడలు వెనుకకు కూలడంతో ప్రాణ పాయము తప్పిందని అదే గోడలు లోపలి భాగంలో పడిపోయి కూలినట్లయితే ప్రాణనష్టం జరిగి ఉండేదని మొత్తం మీద ప్రామాపాయం తప్పిందని కుటుంబీకులు ఊపిరి పీల్చుకున్నారు. ఇండ్లు కూలిపోవడంతో పత్యాన్నమయం ఏమీ లేకపోవడంతో కూలిన ఇల్లు ముందటి భాగంలో నివసించనున్నట్లు బాధితులు తెలిపారు.తండ లో కూలిన ఇండ్ల ను ఆయన పరిషలించారు. ఇల్లు కూలిన రెండు కుటుంబాల బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని స్థానిక నాయకుడు బాల్ రెడ్డి అధికారులను కోరారు. బాధితులకు ప్రత్యానమయ నివాసాలను వెంటనే ఏర్పాట్లను చేపట్టాలని అధికారులను కోరారు. కూలిన ఇండ్ల కు నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నవతెలంగాణ-కోహీర్

భారీ వర్షాలకు మండల కేంద్రంలోని జహంగీర్ వాడలో నివసిస్తున్న అబ్దుల్ ఖాదర్ ఇల్లు గురువారం కూలిపోయింది. అధికారులు స్పందించి తమ ఇంటి నిర్మాణానికి అండగా ఉండాలని అబ్దుల్ ఖాదర్ కోరారు.

నవతెలంగాణ-పట్ పల్లి

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండలంలోని అంబోజిబోగుడ తండాలో సంతోష్ నాయక్, రాజు నాయక్‌లకు చెందిన రెండు ఇండ్లు వెనుక భాగం గురువారం తెల్లవారుజామున కుప్పకూలాయి. గోడలు ఒక్కసారిగా కూలడంతో పెద్ద శబ్దం రావడంతో నిద్రలో నుంచి మేలుకొని కుటుంబీకులు బయటకు పరుగులు తీశారు. ఇండ్లు కూలిన రెండు కుటుంబాల బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని నాయకుడు బాల్‌రెడ్డి కోరారు. .

నవతెలంగాణ-హత్నూర

మండల కేంద్రమైన హత్నూరలో వర్షానికి సుమారు 10 ఇండ్లు కూలిపోవడంతో బాధిత కుటుంబాలకు తహసీల్దార్ పద్మావతి ప్రభుత్వ సాయంతో గురువారం పంచాయతీ కార్యాలయం ఎదుట సర్పంచ్ వీరస్వామి గౌడ్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ చేశారు. సర్పంచ్ వీరస్వామి గౌడ్ మాట్లాడుతూ వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఇల్లు కూలిపోయి దీన స్థితిలో ఉంటున్న కుటుంబాలను ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందించాలని తహసీల్దార్ పద్మావతికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేష్, మాజీ జెడ్పిటిసి ఆశయ్య,మాజీ సర్పంచ్ కిష్టయ్య, ఖదీర్, నర్సింలు, శ్రీకాంత్, పెంటేష్, ఇస్మాయిల్, శంకర్, లక్ష్మయ్య, భూమయ్య, ధనుంజయ, రాములు,వెంకటేష్ గౌడ్, బాధ్యత కుటుంబాలు పాల్గొన్నారు.



అలుగులు పారుతున్న చెరువులు



నవతెలంగాణ-జిన్నారం: జిన్నారం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో గల చెరువు కుంటలు అలుగులు పారుతున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో చెరువు కుంటలు జలకళ సంతరించుకున్నాయి. నిండిన చెరువు కుంటలను చూడడానికి యువకులు రైతులు సరదాగా తరలి వెళ్తున్నారు. మండల కేంద్రమైన జిన్నారంలో గల అక్కమ్మ చెరువు, జిన్నారం మండల పరిధిలో అతిపెద్ద చెరువు అయినా 700 ఎకరాల ఆయకట్టు కలిగిన రాయిని చెరువు లతోపాటుగా ఇతర చెరువు కుంటలన్నీ నిండుకొని అలుగులు పోస్తున్నడంతో పలువులురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జిన్నారం మండల పరిధిలోని అండూర్ పెద్ద చెరువు పూర్తిగా నిండిపోవడంతో ప్రవాహాన్ని డైవర్ట్ చేసి ప్రవాహంతో ప్రజలకు చెరువుకు ఇబ్బందులేకుండా ఇరిగేషన్ అధికారులు ఏఈ దిలీప్ బృందం జాగ్రత్తలు తీసుకున్నారు. అలాగే ఇటీవల బుంగపడిన ఊట్ల అయ్యమ్మ చెరువుకు మరమ్మత్తులు కూడా నిర్వహించారు. మండల పరిధిలోని అతిపెద్ద చెరువు అయినా రాయిని చెరువును తిలకించడానికి యువకులు ఆసక్తిక రపరిచారు. మొత్తం మీద చెరువు కుంటలు నిండడం అలుగులు పారడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జిన్నారం జంగంపేట దారిలో గల వాగు పొంగి ప్రవహిస్తుండడంతో రెండు గ్రామాలకు చెందిన యువత వాగును సందర్శించారు

నవతెలంగాణ-జిన్నారం: జిన్నారం మండల పరిధిలోని జంగంపేట జిన్నారం గ్రామాల మధ్య గల జంగంపేట వాగు పొంగిపొర్లుతుండడంతో ప్రధాన రహదారి పైనుంచి వాగు పారుతోంది. జిన్నారం చెందిన ప్రధాన పెద్ద చెరువు అయినటువంటి రాయని చెరువు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నిండిపోయి అలుగులు పారుతోంది. జంగంపేట వాగు నుండి జిన్నారం జంగంపేట ప్రధాన రహదారి పైనుంచి వాగు ప్రవహిస్తోంది. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలంటూ ఎంపీడీవో రాములు సూచించారు. ఈ మేరకు అక్కడ హెచ్చరికగా రెడ్ రిబ్బన్స్ అధికారులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కాగా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు తీసుకుంటే మంచిదంటూ జిన్నారం జంగంపేట గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. కాగా పెద్ద వర్షాలు వచ్చినా చెరువులు నుండి అలుగులు పారిన ప్రతి సందర్భంలో జంగంపేట జిన్నారం ప్రధాన రహదారిపై వాగుపారుతూ తాము ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందంటూ పలువురు రైతులు, ప్రయాణికులు వాపోయారు.

నవతెలంగాణ-జహీరాబాద్: ఎడతెరిపి లేకుండా వర్షాలు కురియడంతో నారింజడ్యాం నిండుకుండలా మారి పొంగిపొర్లుతోంది. నియోజకవర్గంలో వర్షాలకు నిండిన చెరువులను గ్రామ కార్యదర్శులు, ఇరిగేషన్ శాఖ అధికారులు గురువారం పరిశీలించారు. శాఖాపూర్, మల్చల్మ, కాసింపూర్, అల్గోల్ గ్రామాల చెరువులు నిండుకుండలా మారాయి. జహీరాబాద్ పట్టణంలో రోడ్లన్నీ గుంతలమయంగా మారడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయి. జహీరాబాద్ పట్టణంలోని దత్తగిరి కాలనీ, అహ్మద్నగర్, ఫరీద్నగర్, రాంనగర్, ఎస్బిహెచ్ కాలనీ, అల్లీపూర్‌లలో రోడ్లు దెబ్బతినడంతో ప్రజలు బయటికి రావాలంటేనే జంకుతు న్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ జె స్వామి, ఎంపీడీవో సుమతి, ఎంపీ ఓ మహేష్ సూచించారు. గురువారం వారు నారింజ డ్యామ్‌ను పరిశీలించారు. అత్యవసరమైతే 100 కాల్ చేయాలని సూచించారు.









విద్యార్థి సంఘాలను లోనికి అనుమతించకపోవడం సరికాదు

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మహేష్



నవతెలంగాణ-జోగిపేట

ప్రభుత్వ పాఠశాలల్లోకి విద్యార్థి సంఘాలను అనుమతించకపోవడం సరికాదని, జిల్లా విద్యాశాఖ అధికారి ఇచ్చిన సర్కులర్ తిరిగి వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ డిమాండ్ చేశారు. గురువారం జోగిపేట ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యా రంగంలో ఉన్న సమస్యలు పరిష్కారానికై ఎస్ఎఫ్ఐ అధ్యయన యాత్ర గత రెండు రోజులుగా జిల్లా వ్యాప్తంగ సమస్యలపై హాస్టల్స్ స్కూల్స్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సర్వే చేయడం జరిగినీ, సమస్యలు బయటకు వచ్చాక డీఈవో దృష్టికి తీసుకువెళ్లడంతో ఈ సమస్యలు ఎందుకు పరిష్కరించడం లేదు అని విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ అడగడంతో లిడీఈవోలి వెంటనే విద్యాసంస్థల్లోకి విద్యార్థి సంఘాల నాయకులను లోనికి రాని వద్దని సర్కిల్ ఇవ్వడం చాలా సిగ్గుచేటు అన్నారు. మండలానికి ఒక్క మోడల్ స్కూల్ ఉన్నది గాని అక్కడ కనీసం సౌకర్యాలు లేకుండా విద్యార్థులు అస్తవస్తుల గురవుతున్న పరిస్థితి ఉంది జిల్లాలో ఉన్నటువంటి హై స్కూల్స్ లో విద్యార్థులకు కనీసం ఇప్పటివరకు పాఠ్యపుస్తకాలు పూర్తిస్థాయిలో అందినటువంటి పరిస్థితి లేదు. విద్యార్థులకు రెండు జతలు యూనిఫామ్ కూడా ఇప్పటి ఇవ్వలేదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నటువంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కస్తూర్బా హాస్టల్స్ కూలిపోయే పరిస్థితిలో ఉన్నాయి తక్షణమే అధికారి స్పందించి కస్తూర్బాలలో విజిట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.మోడల్ స్కూల్స్ విద్యార్థులకు కనీసం మౌలిక సదుపాయాలు కల్పించడంలో డీఈవో ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా ఉన్నారు తక్షణమే విద్యార్థుల సమస్యలు గనుక పరిష్కారం చేయకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ నాయకులు, నవీన్, మోహన్, శ్రీకాంత్, రజనీకాంత్, అఖిల్, రవి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ఇండ్లు కూలిన కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలి

వ్యకాస జిల్లా కార్యదర్శి కె. మల్లేషం



నవతెలంగాణ-హవేలి ఘనాపూర్ : అకాల వర్షానికి ఇండ్లు కూలిపోయిన వారికి గృహలక్ష్మీ పథకం మంజూరు చేసి, రూ. 10 వేల నష్టపరిహారం ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే మల్లేశం డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోని శమ్నాపూర్ గ్రామంలో సుమారు 25 ఇండ్లు శిధిలావస్థలో ఉండగా, ఐదు ఇండ్లు పూర్తిగా కూలిపోయాయన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్లు కూలిపోయిన కుటుంబాలను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని, తక్షణ సహాయం కింద ప్రతి కుటుంబానికి రూ. 10 వేలు మంజూరు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇల్లు కూలిపోయిన కుటుంబాలను సురక్షితమైన ప్రాంతాలకు తరలించి వారికి నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు యువసేన వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రాజిరెడ్డి, రాములు, పోచయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కాలేజీలో 31 వరకు అడ్మిషన్

కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల కేంద్రంలో రాయరావ్ సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్‌లో ఈ నెల 31 వ తేది వరకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో చేరడానికి అవకాశం ఉందని కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు తెలిపారు. పదోతరగతి చదివి పాసైన విద్యార్థిని విద్యార్థులు ఈ సంవత్సరం మొదటి సంవత్సరం బైపిసి ఎంపీసీ సిఇసి తెలుగు మీడియంలో చేరేందుకు అవకాశం ఉందన్నారు ఎలాంటి అపరాధ రుసువులు లేకుండా కళాశాలలో చేరే అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు. ఆగస్టు ఒకటి నుంచి 500 అపరాధ రుసుముతో ఆగస్టు 16 వరకు కూడా గడువుందన్నారు కళాశాలలో అనుభవం కలిగిన రెగ్యులర్ లెక్చరర్‌తో బోధించబడతుందన్నారు. కళాశాల లో చేరడానికి సంబంధిత లెక్చరర్స్‌ను సంప్రదించాలని సూచించారు.

కలాం మీకు సలాం



నవతెలంగాణ-టేక్మాల్

కలాం మీకు సలాం అని హెడ్ కానిస్టేబుల్ వీరప్ప అన్నారు. అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా గురువారం మండల పరిధిలోని బోడమట్ పల్లి గ్రామంలో అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వీరప్ప మాట్లాడుతూ సాధారణ కుటుంబంలో జన్మించి అంచలంచెలుగా ఎదుగుతూ భారత రాష్ట్రపతిగా తన సేవలందించిన మహానుభావుడు అని కొనియాడారు. అత్యున్నతమైన భారత రాష్ట్రపతి పదవిని అలంకరించినప్పటికీ ఆయన సాధా రణ జీవితాన్ని గడిపారని గుర్తు చేశారు. 11వ భారత రాష్ట్రపతి ప్రపంచ మేధావి "మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా" భారత రత్న డా"ఏ పి జే అబ్దుల్ కలామ్ ఇలాంటి ఎన్ని పేర్లతో పిలిచినా ఆయనకు సరి రావన్నారు. ఆ మహత్ముని విగ్రహాన్ని గ్రామంలో నెలకొల్పడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి కలాలి రాజేశ్వర్ గౌడ్, వీరభద్ర ఆలయ కమిటీ ఛైర్మెన్ ఉప్పు బస్వరాజ్ ,ప్రధానోపాధ్యాయులు కలాలి ధనుంజయ గౌడ్, హెడ్ కానిస్టేబుల్ వీరప్ప, వార్డు సభ్యులు కొటంగారి శంకరయ్య ఘటంగారీ ఈశ్వరప్ప, బేగరి మొగులయ్య, గడ్డం పాండరి, కంకర కంకర భూషణం, రాజు, జమీర్, అబ్బాస్, నజీర్, శంకరయ్య, సాయిలు, మహమ్మద్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

హవేళిఘనాపూర్ మండల కేంద్రంలో చెరువులో పడి ప్రమాద వశాస్తు చనిపోయిన కడమంచి నర్సింలు అంత్రక్రియల్లో పాల్గొని పార్థివ దేహానికి మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి నివాళులు అర్పించారు. అనంతరం గురువారం హవేళిఘనాపూర్ నుంచి చౌట్లపల్లి, శుక్లాల్ పేట్ తాండ వెళ్లే మార్గం కురుస్తున్న వర్షానికి రోడ్డు మార్గం కొట్టుకపోయింది. అక్కడి ప్రజలతో ఫోన్లో మాట్లాడి అధైర్య పడొద్దు అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. వరద ఉధృతి తగ్గేవరకు ప్రజలు ఎవరు బయటకు రావద్దన్నారు. బ్రిడ్జ్‌కు నిధులు మంజూరయ్యాయని, త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఆమె వెంట జెడ్పీ వైస్ చైర్మన్ లావణ్య రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు మేకల సాయిలు, రామచంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాల కోసం కులాల మధ్య చిచ్చు పెడుతున్నారు



బీఆర్ఎస్ పార్టీ జిల్లా యువత ఉపాధ్యక్షులు మంగ్యానాయక్

నవేవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

గత అనేక సంవత్సరాలుగా లంబాడాలు ఎస్టీ జాబితాలో ఉన్నారని అలాంటి వారిని ఎస్టీల జాబితాలో నుంచి తొలగించాలంటూ బీజేపి ఎంపీ సోయం బాపూరావ్ కోర్టుకు వెల్లడం నీచమైన చర్య అని వెంటనే లేఖను వెనక్కి తీసుకోవాలని లేదంటే తెలంగాణాలో బీజేపిని రాష్ట్రంలో తిరగనీయకుండా లంబాడాల తిరుగుబాటుకు గురికాకతప్పదని బీఆర్ఎస్ పార్టీ జిల్లా యువత ఉపాధ్యక్షులు మంగ్యానాయక్ డిమాండ్ చేశారు. గురువారం మనోహరాబాద్‌లో విలేఖరులతో మాట్లాడుతూ లంబాడీలు ఎన్నో సంవత్సరాలుగా ఎస్టీల జాబితాలో ఉన్నారని తెలిపారు. అలాంటి తమను ఎస్టీల జాబితాలో నుంచి తొలగించాలంటూ బీజేపి ఎంపీ సోయం బాపూరావ్ సుప్రీం కోర్టుకు వెల్లడం, కేంద్ర మంత్రి అమీత్‌షాకు, గిరిజన శాఖ మంత్రి అర్జున్ ముండాలను కలిసి లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని కోరడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరి స్వార్థ రాజకీయాల కోసం ఇప్పటి వరకు కలిసి మెలసి ఉన్న కులాల మధ్య చిచ్చు పెట్టాలనే ప్రయత్నం చేస్తున్నట్టు తెలిపారు. తాము నిజమైన ఎస్టీలమని అలాంటి తమను ఎస్టీల జాబితాలో నుంచి తొలగించాలనే ఆలోచనను విరమించుకోవాలన్నారు. లేదంటే బీజేపి పార్టీని కానీ ఎంపీ సోయం బాపూరావ్‌ను తెలంగాణ రాష్ట్రంలోని తాండాలలో తిరగనీయమని, లంబాడాలను తిరుబాటు తప్పదన్నారు. వెంటనే లంబాడాలకు వ్యతిరేకంగా కోర్టులో వేసిన పిటీషన్‌ను వెనక్కి తీసుకోవాలని, లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా లంబాడాలు పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్టు మంగ్యానాయక్ పేర్కొన్నారు.

రైతు బీమా క్లైమ్ ఫార్మ్‌ను నమోదు చేయించుకున్న ఏఈఓ



నవతెలంగాణ-నార్సింగి

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నార్సింగి మండల బీ.ఆర్.ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు, పీ.ఏ.సీ.ఎస్ మాజీ చైర్మన్ థౌర్య నాయక్ రైతు బీమా క్లైయిమ్ ఫారంను వారి కుటుంబ సభ్యుల నుంచి ఏ.ఈ.ఓ విజ్ఞంబణ నమోదు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద తండా సర్పంచ్ ఛత్రియ నాయక్, బీ.ఆర్.ఎస్ నాయకులు, న్యాయవాది అంచనూరి రాజేష్, పీ.ఏ.సీ.ఎస్ డైరెక్టర్ బిక్యా నాయక్, పెద్ద తండా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు బాషా నాయక్ తదితరులు ఉన్నారు.

బోరుబావి నుంచి ఉబికి వస్తున్న నీరు



నవతెలంగాణ -పాపన్నపేట

పాపన్నపేట పరిధిలోని వివిధ గ్రామాల్లో ఇటీవల కురుస్తున్న వర్షాలకు భూగర్భ జలాలు విపరీతంగా పెరిగిపోయాయి. పాపన్నపేటకు చెందిన బట్టు నాగరాజు పొలంలో ఉన్న బోరుబావి నుంచి మోటర్ ఆన్ చేయకుండానే నీరు పెద్ద ఎత్తున ఉబికి వస్తుంది. దీంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఆసక్తిగా తిలకిస్తున్నారు. గత చరిత్రలో మండల పరిధిలో ఎన్నడూ కూడా బోరుబావి నుంచి ఊహించని రీతిలో ఈ రకంగా నీరు ఉబికి రావడం చూడలేదని స్థానికులు వెల్లడించారు. అంతేకాకుండా మండల కేంద్రమైన పాపన్నపేటలోని మూడు చెరువులు కూడా గురువారం అలుగు పారడం విశేషం.

ప్రమాదవశాత్తు నీటమునిగి యువకుడు మృతి



నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

ప్రమాదవశాత్తు నీటిలో మునిగి ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రం హవేలీఘనపూర్‌లో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కడమంచి రాజయ్య-మల్లమ్మ దంపతుల పెద్ద కుమారుడు నర్సింలు (20) గురువారం ఉదయం గ్రామశివారులో ఉన్న డైట్ ఎదురుగా ఉన్న చెక్ డ్యాంలో కుటుంబసభ్యులతో కలిసి చేపలు పట్టేందుకు వెళ్లారు నర్సింలు వలను పట్టుకుని చెక్ డ్యాంలోకి దిగారు. ఈ క్రమంలో నర్సింలు దిగిన వైపు లోతైన గుంతలు ఉండడంతో ప్రమాదవశాత్తు జారి నీటిలో నర్సింలు మునిగి పోయాడు. గమనించిన కుటుంబసభ్యులు నర్సింలును బయటకు తీయగా అప్పటికే మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించి, మృతదేహాన్ని మెదక్ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు.

గంగమ్మకు పూజ చేసిన సర్పంచ్, ఎంపీటీసీ



నవతెలంగాణ-చేగుంట : ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు, కుంటలు జలకళ సంతరించుకున్నాయి. అలాగే చేగుంట పట్టణ కేంద్రంలో ఊర చెరువు అలుగు పారుతుంది. గురువారం సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్, ఎంపీటీసీ అయిత వెంకటలక్ష్మి రఘురాంలు చెరువు మత్తటి వద్ద గంగమ్మకు పూజలు చేశారు. చెరువుల నిండడంతో రైతులు, గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజేష్, స్వర్గం సిద్ధిరాములు, తలారి లింగం, సిరిసిల్ల ప్రభాకర్, సోమ వెంకటి, సంద్రుగు రవి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

- కనీస వేతనం రూ.19 వేలు చెల్లించాలి
- కలెక్టరేట్ ఎదుట ధర్నా
- అదనపు కలెక్టర్ రమేష్‌కు వినతి పత్రం అందజేత



నవతెలంగాణ - మెదక్

గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించి, వేతనాలు పెంచాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏ.మల్లేశం పేర్కొన్నారు. గురువారం మెదక్ కలెక్టరేట్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, అదనపు కలెక్టర్ రమేష్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలన్నారు. పంచాయతీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని, ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు ఇవ్వాలని తెలిపారు. మల్టీపర్పస్ విధానం రద్దు చేసి, కారోబార్ బిల్ కలెక్టర్‌లను నియమించాలన్నారు ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.10 లక్షల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కార్మికుల పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలన్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘం సీఐటీయూ జేఏసీ ఆధ్వర్యంలో జూలై 6 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం సీఐటీయూ జిల్లా కార్యదర్శి బస్వరాజ్, ఉపాధ్యక్షులు బాలమని, కోశాధికారి నర్సమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 51 తీసుకొచ్చి మల్టీపర్పస్ విధానాన్ని ప్రవేశపెట్టింది వివిధ రకాల కేటగిరీలను రద్దుచేసి కారోబార్, బిల్ కలెక్టర్ల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తుందన్నారు. గ్రామ పంచాయతీలలో కొత్త ట్రాక్టర్లు వచ్చిన తర్వాత పంచాయతీ కార్మికులతో డ్రైవింగ్ చేయించడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా పెరుగుతున్నాయన్నారు. అందరికి రెగ్యులర్‌గా సబ్బులు, నూనెలు, డ్రెస్సులు ఇవ్వడం లేదన్నారు. ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు పరిహారం ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ జిల్లా, మండల నాయకులు మల్లేశం, రాజు, రవి, శంకర్, బాబు, శంకర్, శేఖర్, నాగరాజు, మహేందర్, నరసింహులు, కిష్టప్ప, లక్ష్మి, శోభ, బాలమణి తదితులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



మెదక్ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి

నవతెలంగాణ - మెదక్

భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. గురువారం మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మరో రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు అత్యవసర పరిస్థితిలోనే బయటకు రావాలని కోరారు. ప్రజలు కూలేందుకు సిద్ధంగా ఉన్న ఇళ్లలో ఉండకూడదని, కరెంటు స్తంభాలు, చెట్లు, కాలువల మ్యానువల్ వద్దకు వెళ్ళవద్దని సూచించారు. పాత ఇండ్లలో నివసించవద్దని విజ్ఞప్తి చేశారు. అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించినట్లు వివరించారు. సీఎం కేసీఆర్, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఇటీవల మెదక్ అభివృద్ధికి రూ.20 కోట్లు మంజూరు చేశారని, ఆ నిధులతో ముందుగా ప్రధాన సమస్యలను గుర్తించి పనులు చేపడతామని చెప్పారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్, నాయకులు అంజగౌడ్ ఉన్నారు.

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

గత వారం రోజులుగా ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు శిధిలావస్థలో ఉన్న ఇండ్లలో నివాసముండవద్దని, ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని బీఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బాషబోయిన చంద్రశేఖర్ ముది రాజ్ సూచించారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని కోనాయిపల్లి గ్రామంలోని శెట్టి రఘుపతి, రావెల్లి పోచయ్య, సాకలి ముత్యాలుల ఇండ్లు పాక్షికంగా కూలాయి. దాంతో గురువారం నాయకులు బాష బోయిన చంద్రశేఖర్ ముదిరాజ్, కార్యదర్శి నవీన్‌తో కలిసి వీధులలో తిరుగుతూ ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శిథిలావస్థకు చేరుకున్న ఇండ్లలో నివాస ముండవద్దని సూచించారు. వర్షాలకు ఇండ్లు కూలే ప్రమాదం ఉంటుందని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే వర్షాలు కురుస్తున్నందున ప్రజలు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని తెలిపారు. నీరు నిలువ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని నీటి నిలువతో దోమలు ఈగలు పెరిగిపోయి అంటురోగాలు వచ్చే ఆస్కారం ఉంటుందన్నారు. ప్రజలు పరిసరాల పరిశుభ్రతపై అవగాహనతో ఉండాలని సూచించారు.

నవతెలంగాణ-నార్సింగి



భారీగా కురుస్తున్న వర్షాల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపిపి చిందం సబిత రవీందర్ కోరారు. మరో రెండు రోజులు భారీ వర్షాలు ఉన్నాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అత్యవసరమైతేనె ప్రజలు బయటకు వెళ్ళాలని, రైతులు పొలాల్లో విష కీటకాలతో బోరు స్టార్టర్ ల వద్ద జాగ్రత్తగా ఉండాలని, చెరువులకు, కుంటలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఇప్పటి వరకు మండల వ్యాప్తంగా మూడు ఇండ్లు పాక్షికంగా, రెండు ఇండ్లు పూర్తిగా కూలిపోయాయన్నారు. అన్ని గ్రామాల వీ.ఆర్.ఏ ల తో కూలిన, పాత బడిన ఇండ్ల వివరాల కోసం సర్వే చేయిస్తున్నామని తెలిపారు. కూలడానికి సిద్ధంగా ఉన్న ఇండ్లలో నివసిస్తున్న వారికి ప్రత్యామ్నాయ మార్గం సూచించాలని ఆదేశించామన్నారు. నీటి పారుదల శాఖ వారితో చెరువులు, కుంటలు, వాగులలో నీటి స్థాయి వివరాలు నమోదు చేయిస్తున్నామన్నారు. వ్యవసాయ అధికారులతో మండల వ్యాప్తంగా నీట మునిగిన పంటల వివరాలను సర్వే చేసి పంపాలని ఆదేశించామన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా ఎంపీపీ, గ్రామ పంచాయితీ కార్యాలయాలలో సంప్రదించాలని సూచించారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-నిజాంపేట : గత వారం రోజుల క్రితం ఆర్థిక ఇబ్బందులతో గేరిగంటి శ్రీకాంతు(35) ఆత్మహత్య చేసుకున్నాడు. అతనికి భార్య శ్యామల, ఇద్దరు కూతుర్లు ఉన్న సమాచారం తెలుసుకొని జెడ్పీటీసీ నిత్యావసర సరుకులు, రూ.5000లను మృతు ని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జాల పోచయ్య, తాడెం శ్రీకాంత్ గేరిగంటి బాబు, గేరుగంటి నర్సింలు తదితరులు పాల్గొన్నారు

అంబేద్కర్ వాడలో ఎంఎస్ఎస్ఓ ఆధ్వర్యంలో బోరు



నవతెలంగాణ- నిజాంపేట

మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ చైర్మన్ మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో మండల పరిధిలోని నందిగామ గ్రామంలోని అంబేద్కర్ వాడలో బోరు వేశారు. బోరు వేసినందుకు ఎం ఎస్ ఎస్ ఓ చైర్మన్‌కు, సంస్థకు అంబేద్కర్ సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో నిజాంపేట వెంకటేశ్ గౌడ్ , జడ్చర్ మంగ్య , బిజ్జ దాసు , దయాకర్ గ్రామస్తులు పాల్గొన్నారు



ఇండ్లు కూలిన వారికి ఆర్థిక సహాయం

గత వారం రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు మండల పరిధిలోని జడ్చర్, తిప్పనగుళ్ల , గ్రామాలలో గుడిసెలు, ఇండ్లు, కూలిపోయినందున ఏడుగురు కుటుంబాలకు టాపర్లను అందించడం జరిగింది. తిప్పనగుల్ల గ్రామానికి చెందిన భత్తి భూమయ్యకు రూ.3000లు, జెడ్చెరువు లక్ష్మణ్‌కు టాపర్ అందించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట వెంకటేష్ గౌడ్ మంగ్యా ఎంఎస్ఎస్ఓ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

- పాత పెన్షన్ విధానం అమలుచేయాలి
- జీతాలతో సహా పెండింగ్ బిల్లుల సమస్యలు పరిష్కరించాలి
- జులై 1వ తేదీ నుంచి పీఆర్సీని ప్రకటించాలి
- టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్



నవతెలంగాణ-మెదక్

ఉద్యోగుల పెండింగ్ బిల్లుల సమస్యలతోపాటు సీపీఎస్‌ను రద్దు చేసి, జులై 1 నుంచి పీఆర్సీని అమలు చేయాలని టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం జిల్లా కేంద్రంలోని టిఎన్జీఓ భవనంలో ఏర్పాటు చేసిన జిల్లా కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ చాలా కాలంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఒకటవ తేదీ జీతాలు రాకపోవడం, సరెండర్ లీవ్, ఇలా అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఎస్ ఉద్యోగులు అనేక రకాల సమస్యలతో సతమతమవుతున్నారని, వారి సమస్య పరిష్కార నిమిత్తం నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం ప్రవేశపెట్టే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం జీవో నెంబర్ 79 విడుదల చేసిన క్రమంలో జిల్లా కలెక్టర్ యుద్ధ ప్రతిపాదికన కారుణ్య నియామకాలు చేపట్టి వారి కుటుంబాలను ఆదుకోవాలన్నారు. జూలై 1వ తేదీ నుంచి పీఆర్సీని అమలుచేసి మానిటరీ బెనిఫిట్స్ ఇవ్వాలని, ఇప్పటికే ఉద్యోగులు రెండు పీఆర్సీలు నష్టపోయారన్నారు. స్వరాష్ట్రంలో న్యాయం జరిగేలా చూడాలని, ప్రభుత్వ ఉద్యోగుల భాగస్వామ్యంతో నగదు రహిత వైద్యం అందించే విధంగా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని అన్ని యూనిట్లు, డిపార్ట్మెంట్ ఫోరం సభ్యత్వ నమోదు కార్యక్రమం, సర్వసభ్య సమావేశాలు చేపట్టి ఎన్నికలు నిర్వహించి సంఘాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ఆయా సమస్యల పై జిల్లా కార్యదర్శి మినికి రాజ్ కుమార్ తీర్మానాలు ప్రవేశపెట్టగా సభ్యులందరూ ఆమోదించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అనురాధ, జిల్లా కోశాధికారి రమేష్, ఉపాధ్యక్షులు మనోహర్, ఎండి ఇక్బాల్ బాషా, ఎం కె టి అర్షద్, ఎండి ఫజలుద్దీన్, సంయుక్త కార్యదర్శి రాధా, కార్యనిర్వాహ కార్యదర్శి చిరంజీవ ఆచార్యులు, కార్యవర్గ సభ్యులు లీల, విష్ణువర్ధన్ రెడ్డి, మెదక్ యూనిట్ అధ్యక్షులు శివాజీ, ఏడుపాయల వనదుర్గ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, ప్రశాంత్, నర్సాపూర్ యూనిట్ అధ్యక్షులు శేషాచారి, రామాయంపేట యూనిటీ అధ్యక్షులు ప్రభాకర్, చేగుంట యూనిట్ అధ్యక్షుడు అశోక్ రెడ్డి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఫోరం అధ్యక్షుడు యాదగిరి గౌడ్, పంచాయతీ సెక్రటరీల ఫోరం అధ్యక్షులు నగేష్, హాస్టల్ వెల్ఫేర్ ఫోరం కార్యదర్శి శ్రీనివాస్, పశుసంవర్ధక శాఖ కార్యదర్శి సలావుద్దీన్ పాల్గొన్నారు.

జలమయమైన కాలనీలను సందర్శించిన ఎమ్మెల్యే

పట్టణంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

ఎక్కడ వర్షం నీరు నిలవకుండా అధికారులకు ఆదేశాలు

నవ తెలంగాణ-మెదక్ టౌన్

ఎడతెరపి లేని వర్షం అడుగు బయటకు వేయలేని పరిస్థితిలో ప్రజల క్షేమమే ధ్యేయంగా మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి సుడిగాలి పర్యటన చేస్తున్నారు. నియోజకవర్గం కేంద్రమైన మెదక్‌లోనే బస చేసి ప్రజల ఇబ్బందులను ప్రజా ప్రతినిధులు, కార్యకర్తల ద్వారా ఎప్పటికప్పుడు తెలుసుకొని పరిష్కరిస్తున్నారు. గురువారం వర్షం నీటితో జలమయమైన







మెదక్ పట్టణంలోని సాయి నగర్, ఆటోనగర్, వెంకట్రావు నగర్ కాలనీతో పాటు పలు కాలనీలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ అధికారులు, కౌన్సిలర్లతో కలసి వర్షంలోనే పర్యటించారు. సాయి నగర్‌లో ఓపెన్ ప్లాట్‌లో ఉన్న నీటి నిల్వలు మురికి నీరుగా మారకుండా బయటకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. ప్లాట్ల యజమానులకు నోటీసులు జారీ చేసి మట్టిని నింపించాలని సూచించారు. లేకుంటే మున్సిపల్ ఆధ్వర్యంలో ఓపెన్ ప్లాట్‌లలో మొక్కలు నాటాలని తెలిపారు. అంతర్గత, ప్రధాన రహదారులపై వర్షం నీరు నిలవకుండా చూడాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండాలని, ప్రజల ఫిర్యాదులను వెంటనే స్వీకరించి స్పందించాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంత ప్రజలకు సూచనలు ఇస్తూ ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. అనంతరం గోల్కొండ వీధి, మార్కెట్ యార్డ్ వెనకాల ఇండ్లను పరిశీలించారు. వర్షం నీరు ఇళ్ళలోకి రావడంతో గోల్కొండ వీధిలో ఉన్న స్థానికులను ప్రభుత్వ పాఠశాలలోకి తరలించి వారికి సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ కమిషనర్ జానకి రాంసాగర్, డీఈ మహేష్ కౌన్సిలర్లు సంయోద్దీన్, సులోచన ప్రభు రెడ్డి, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఉమర్ నాయకులు రాగి అశోక్, జుబేర్ తదితరులు ఉన్నారు.

అదనపు కలెక్టర్‌ను కలిసిన డా. డి.వైద్యనాథ్

నవతెలంగాణ-సంగారెడ్డి :

సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) గా బాధ్యతలు చేపట్టిన మాధురిని సంగారెడ్డి జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు డా. డి.వైద్యనాథ్ కోశాధికారి డా.సంతోష్ కుమార్ లు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



రైతులకు కేంద్రం అందజేస్తున్న ఎరువులపై అవగాహన

బీజేపీ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్



నవతెలంగాణ-పాపన్నపేట

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు లకు ఇస్తున్న సబ్సిడీ ఎరువు లపై గురువారం మండల పరిధిలోని లక్ష్మీనగర్ గ్రోమోర్ సెంటర్‌లో రైతులకు అవగాహన కల్పించినట్లు బీజేపీ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్ తెలిపారు. ఒక యూరియా బస్తాకు రూ.900/-, ఒక డిఏపి బస్తాకు రూ.1650/-, రైతు నష్టపోయిన పంటకు" పసల్ భీమా"యోజనపథకం కింద అందజేసే పరిహారాన్ని రైతులకు వివరించినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు ఆకుల సుధాకర్, మండల అధ్యక్షుడు సంతోష్ చారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎరువుల మీద ఇస్తున్న రాయితీ గురించి, కిసాన్ సమ్మాన్ నిధి నిధుల విడుదల గురించి రైతులకు వివరించారు. మన గ్రోమోర్ సెంటర్ మేనేజర్ కోరబోయిన బాలరాజ్, ఫీల్డ్ స్టాఫ్ సాయిబాబా, అకౌంటెంట్ సుధాకర్, బీజేపీ నాయకులు రైతన్నలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు రాజు, యాదగిరి, కోటేశ్వరరావు, మన గ్రోమోర్ నిర్వాహకులు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష నగదు, బంగారు ఆభరణాలు చోరీ

వారం రోజులలో రెండు దొంగతనాలు

నవ తెలంగాణ-హవేలీ ఘనపూర్

ఇంట్లో ఎవరి లేని సమయంలో తాళం తీసుకుని రూ. లక్ష నగదు, బంగారు అభరణాలు చోరి జరిగిన ఘటన మండల కేంద్రం హవేలిఘనపూర్‌లో గురువారం వెలుగులోకి వచ్చింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన లక్ష్మణ్ రెడ్డి-రమ్య దంపతుల కుమారుడు కౌశిక్ రెడ్డి గత కొన్ని రోజుల క్రితం మెదక్ పట్టణ పరిధిలోని నూతన కలెక్టరేట్ సమీపంలో హోటల్‌ను ప్రారంభించారు. ఇంట్లో ఎవరు లేని సమయంలో తాళాలు తీసుకుని గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లో చొరబడి రూ. లక్ష నగదు. నాలుగున్నర తులాల బంగారు అభరణాలను ఎత్తుకెళ్లారు. కూలీలు డబ్బులు ఇచ్చేందుకని లక్ష్మణ్ రెడ్డి భార్య రమ్య బీరువా తాళం తీయగా, అందులో నగదు, బంగారు అభరణాలు కనిపించక పోవడంతో చోరి జరిగిందని గుర్తించారు. వారం రోజుల్లో రెండు వరస దొంగతనాలు జరగడంతో మండల ప్రజలు భయాందోళన చెందుతున్నారు. విషయం తెలుసుకున్న మెదక్ రూరల్ సీఐ విజయ్ ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు.



వర్షంలోనూ జీపీ కార్మికుల సమ్మె



నవతెలంగాణ-నంగునూరు : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడం లేదని నిరసిస్తూ వర్షంలోను సమ్మె చేపట్టారు. ఎంపీపీ కార్యాలయం ముందు కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం 22వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జిల్లా జేఏసీ నాయకురాలు దేవులపల్లి బాల్ నర్సవ్వ మాట్లాడుతూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. నాయకుడు బిళ్ళం బాలయ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు వర్షాన్ని కూడా లెక్కచేయకుండా నిరవధిక సమ్మె చేస్తున్నారన్నారు. కార్మికులు 22 రోజులు సమ్మె చేస్తున్నప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, లేనిచో సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. వర్షాల కారణంగా కలెక్టర్ ఆఫీస్ ముట్టడి వాయిదా వేయడం జరిగిందని, మరో సారి ప్రకటించి కలెక్టర్ ఆఫీస్ ముట్టడి చేస్తామని డిమాండ్ చేశారు. జిల్లా నాయకురాలు దేవులపల్లి రాజమౌళి, మండల కార్యదర్శి చిట్యాల కనకయ్య, సనాది నరసింహులు, ఇప్పల రాజశేఖర్, శంకర్, పరశురాములు, లింగంపల్లి కనకవ్వ, దేవులపల్లి రేణ, లక్ష్మి, గాలవ్వ,దేవవ్వ, సౌజన్య పాల్గొన్నారు.

సంఘర్షణ సైకిల్ యాత్రకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రెడ్డమైన అరవింద్

నవతెలంగాణ-సిద్దిపేట



సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా విద్యా రంగ సమగ్ర అభివృద్ధికై నిర్వహించిన సంఘర్షణ సైకిల్ యాత్ర ముగిసిందని, సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రెడ్డమైన అరవింద్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 18న చేర్యాలలో ప్రారంభమై, జిల్లావ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టల్లను, ప్రభుత్వ విద్యా సంస్థలను సందర్శించి సమస్యలను తెలుసుకున్నామని తెలిపారు. వానను సైతం లెక్కచేయకుండా ఈ యాత్ర కొనసాగిందన్నారు. విద్యార్థుల నుంచి తెలుసుకున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భవిష్యత్తులో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు ముట్టడిస్తామని తెలిపారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్



భారీ వర్షాల కారణంగా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్ కోరారు. వరుసగా కురుస్తున్న వర్షాల వలన చెరువులు, కుంటలు, వాగులు వంకలు అన్ని పూర్తిగా నిండి ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయన్నారు. రైతులు వ్యవసాయ పనులకు వెళ్ళరాదని, టూ వీలర్స్, ఆటోలు, కార్లు ఇతర వాహనదారులు ఇతర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు బ్రిడ్జిలు, కల్వర్టుల వద్ద జాగ్రత్తగా గమనించి వెళ్లాలని సూచించారు. చెరువులు, రిజర్వాయర్లు, వాగులు, వంకలు పూర్తిగా నిండి ఉన్నందున మత్స్యకారులు, ఇతరులు ఎవరు చేపలు పట్టడానికి వెళ్లరాదన్నారు. కరెంటు స్తంభాలు, పాటుబడిన భవనాలకు దూరంగా ఉండాలని తెలిపారు.

ఓటు హక్కు వినియోగంపై అవగాహన

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ మండలంలోని గాంధీనగర్, తోటపల్లి గ్రామాలలో గురువారం గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద రెవిన్యూ అధికారులు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. తోటపల్లి పోలింగ్ కేంద్రం 55, గాంధీనగర్ పోలింగ్ కేంద్రం 56, 57 లో ఎలక్ట్రానిక్ మిషన్ ద్వారా ఓటరుకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సర్పంచులు దుండ్ర భారతి జనార్ధన్, పోలవేణి లత సంపత్, గిర్దవరు సుహాసిని, జూనియర్ అసిస్టెంట్ కరీం తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం ఆశయ సాధనకు కృషి చేయాలి

- సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి బండమీది కరుణాకర్

నవతెలంగాణ-చేర్యాల



మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని అబ్దుల్ కలాం సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి బండమీది కర్ణాకర్ అన్నారు. అబ్దుల్ కలాం 8వ వర్ధంతి సందర్భంగా గురువారం అబ్దుల్ కలాం సేవా సంస్థ ఆధ్వర్యంలో చేర్యాల మండలం నాగపురి గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కరుణాకర్ మాట్లాడుతూ దేశానికి అబ్దుల్ కలాం చేసిన సేవలు ఎనలేనివన్నారు. క్షిపణి శాస్త్రవేత్తగా, రాష్టపతిగా అబ్దుల్ కలాం దేశ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. భారత దేశ ఔన్నత్యాన్ని ప్రపంచ నలుమూలాలలకు విస్తరించారన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ కలాం సేవా సంస్థ ఉపాధ్యక్షులు గడ్డల మహిపాల్, ఉప సర్పంచ్ ప్రజ్ఞాపూర్ ఎల్లేశం, మాజీ వైస్ ఎంపీపీ కుందారపు రాములు, సంస్థ ప్రతినిధులు గూడెపు మహేష్, నాగపురి సత్యనారాయణ, బండకింది నర్సింహులు, తుమ్మ వెంకటేశం పాల్గొన్నారు.

వ్యక్తి ప్రాణాలను కాపాడిన మున్సిపల్ మాజీ చైర్మెన్

నవతెలంగాణ- సిద్దిపేట



పట్టణ మాడ్రన్ బస్టాండ్ ప్రాంతంలోని లక్ష్మీ టీ పాయింట్ వద్ద లింగం అనే వ్యక్తి చాయ్ తాగుతూ ప్రమాదవశాత్తు డ్రైనేజీలో పడి, సుమారు 60 మీటర్ల వరకు నీటిలో కొట్టుకుపోయాడు. అప్పుడే అక్కడ పరిసరాలను పరిశీలిస్తున్న మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు వెంటనే అక్కడి ప్రజలతో కలిసి ఆ వ్యక్తిని రక్షించారు. మున్సిపల్ సిబ్బందిని పిలిచి ఇంటి వద్ద ఆయనను క్షేమంగా వదిలిపెట్టిరావాల్సిందిగా సూచించారు. సదరు వ్యక్తి రాజనర్సుకు కృతజ్ఞతలు తెలిపారు.

వరద ప్రాంతాల పరిశీలన

- మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండలంలోని వరద ప్రాంతాలను గురువారం మాజీ ఎంపీపీ జాప జాప శ్రీకాంత్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్కెనపల్లి,దర్గపల్లి వాగుల్లో భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని సూచించారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసించే ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. డ్రైనేజీ కాలువలు చెరువులు, వాగులు, కుంటల వద్దకు ప్రజలు వెళ్లకూడదని పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా ఇనుప స్తంభాలు పరికరాలు ఉంటే పిల్లలు వాటిని ముట్టుకోకూడదన్నారు. చెరువుల్లో చేపలు పట్టే మత్స్య కార్మికులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే రాజగోపాల్ పేట పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట రూరల్ సీఐ చేరలు, రాజగోపాల్ పేట ఎస్ఐ రాజు గౌడ్, పోలీస్ సిబ్బంది, ఇరిగేషన్ ఈఈ గోపాలకృష్ణ, డిప్యూటీ ఈఈ చంద్రశేఖర్, జేఈ ఇర్ఫాన్, రాజు, దర్గపల్లి సర్పంచ్ సీత బాలయ్య, ఉపసర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, జెపి తండా సర్పంచ్ భూక్యా బిక్షపతి నాయక్, ఆకుబత్తిని రాము, బీఆర్ఎస్వీ ఉపాధ్యక్షులు అప్పల శేఖర్ యాదవ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వర్షాలపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

- మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

నవ తెలంగాణ-గజ్వేల్



అకాల వర్షాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అన్నారు. వరుసగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో గురువారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 9 వ వార్డ్ 1 ,16.వార్డులో కూలిపోయిన ఇళ్లను, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలను, మురికి కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీగా కురుస్తున్న వర్షాలు అందరు కూడా గమనించాలని, అవసరమైతే తప్ప, ఎవరు కూడా బయటకు రావద్దన్నారు. అలాగే ఎవరికైన ఎక్కడన ఇల్లు కూలి వ్యవస్థలో ఉందంటే వెంటనే మున్సిపల్ కౌన్సిలర్స్‌కుగాని తమ సిబ్బందికి తెలపాలన్నారు.. వారి వెంట వైస్ చైర్మన్ జక్కి ఉద్దీన్, కమీషనర్ .విద్యాధర్, కౌన్సిలర్స్ మామిడి విద్యారాణి శ్రీధర్,బొగ్గుల చందు, నాయకులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

డిగ్రీ అడ్మిషన్ పొందని విద్యార్థులకు శుభవార్త

నవతెలంగాణ-సిద్దిపేట: దోస్త్ 2023 ద్వారా నిర్వహించే డిగ్రీ అడ్మిషన్ల స్పెషల్ పేజ్‌ను డిగ్రీ అడ్మిషన్ పొందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సిహెచ్ ప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ దోస్త్ 2023 ద్వారా ఇప్పటివరకు రిజిస్ట్రేషన్ చేసుకోని విద్యార్థులు, రిజిస్ట్రేషన్ చేసుకున్నా ఏ కళాశాలలో సీట్ అలాట్మెంట్ పొందని విద్యార్థులు మాత్రమే అర్హులన్నారు.

ఆగస్టు 1 నుంచి 11 వరకు రిజిస్ట్రేషన్, వెబ్ ఆప్షన్లు ఎంపిక ఆగస్టు 12 వరకు, సీట్ల కేటాయింపు ఆగస్టు 16న, కళాశాలలో రిపోర్టింగ్ చేసుకోవడానికి ఆగస్టు 19 వరకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఇంటర్మీడియట్ పాసైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

హుస్నాబాద్‌లో అత్యధిక వర్షం

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలలో సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్ లో రికార్డు స్థాయిలో అత్యధిక వర్షం కురిసింది. సిద్దిపేట రూరల్ 95.5, దుబ్బాక 76.5 , చిన్నకోడూర్ 78.5, బెజ్జంకి 109.3 , కోహెడ 144.7, అక్కన్నపేట 162.6, హుస్నాబాద్ 186.6 వర్షపాతం కురిసింది. సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్‌లో ఎక్కువ వర్షం కురిసి అత్యధిక వర్షపాతం నమోదయింది.

భారీ వర్షం.. నిండిన చెరువులు, కుంటలు

- ఎక్కడ వారు.. అక్కడే
- స్తంభించిన రాకపోకలు

నవతెలంగాణ-నంగునూరు

అల్పపీడన ద్రోణి ప్రభావంతో నాలుగైదు రోజుల నుంచి నంగునూరు మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ఎక్కడ వారు అక్కడే జలదిగ్బంధంలో ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. బుధవారం నుంచి నంగునూరు మండలంలో భారీ వర్షం కురిసింది. గురువారం నంగునూరు మండలంలో 107.6 మీ. మీ వర్ష పాతం నమోదైంది. నాలుగైదు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల వల్ల శిథిలావస్థకు చేరిన ఇండ్లలో ఉండకూడదని రెవెన్యూ అధికారులు వెల్లడించారు. భారీ వర్షాల వల్ల కూలిన ఇండ్లను రెవెన్యూ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తున్నారు. భారీ వర్షాల వల్ల వరి నాట్ల మడులు పూర్తిగా నిండా మునిగాయి. మరి కొంత నాట్లు వర్షానికి కొట్టుకపోయాయి.

స్తంభించిన రాకపోకలు

నంగునూరు మండలం దర్గపల్లి శివారులో చెక్ డ్యాంపై కల్వర్టు పనులు కొనసాగుతున్నాయి. దర్గపల్లి నుంచి చిన్న కోడూరు మండలానికి వెళ్ళేందుకు తాత్కాలికంగా పైపులు వేసి రోడ్డు వేశారు. వర్షాలకు ఆ రోడ్డు తెగిపోయింది. దీంతో ఆ మార్గం గుండా వెళ్ళేందుకు వీలు లేకుండా పోయింది. నంగునూరు



మండలంలో కురిసిన వర్షాలకు పెద్ద వాగుపై నాలుగు చోట్ల రాకపోకలు నిలిచిపోయాయి. ఖాతా-జాలపల్లి, ఘనపూర్-నంగునూరు, అక్కెనపల్లి-నంగునూరు, అక్కెనపల్లి-బస్వాపూర్ వంతెనలపై నుంచి వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో ఆయా మార్గాల్లో రాకపోకలు నిలిపి వేశారు. పెద్ద వాగుపై ఉన్న తొమ్మిది చెక్ డ్యాంలు నిండి ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.దీంతో పెద్ద వాగు జలకళ సంతరించుకుంటుంది. ఎటూ చూసినా నీళ్ళే నీళ్ళు కనబడుతున్నాయి. పెద్ద వాగు ఉధృతంగా ప్రవహించడంతో మూడవసారి కోహెడ మండలం బస్వాపూర్ గ్రామ సరిహద్దుల్లో మోయతుమ్మద వాగుపై రాకపోకలు నిలిచిపోయాయి. సముద్రాల క్రాసింగ్ నుంచి గట్లమల్యాల మీదుగా వచ్చే



వాహనాలు నిలిచిపోయాయి నంగునూరు మండలంలోని అక్కెనపల్లి పెద్ద వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో వరంగల్, హుస్నాబాద్, హుజురాబాద్ నుంచి వచ్చే బస్సుల రాకపోకలు నిలిచిపోయాయి.ఉమ్మడి మెదక్, వరంగల్ జిల్లాల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గురువారం నంగునూరు తహశీల్దార్ దిలీప్ నాయక్, సిద్దిపేట రూరల్ సీఐ చేరలు, రాజగోపాల్ పేట ఎస్ఐ రాజు గౌడ్, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, సొసైటి చైర్మన్ కోల రమేష్ గౌడ్ తదితరులు వాగు పరివాహక ప్రాంతాల్లో పర్యటించి అప్రమత్తం చేశారు. సిద్దిపేట వాగవతలి గ్రామాలకు వెళ్ళే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

పాఠశాల అభివృద్ధి, నిర్మాణాల ప్రగతిపై సమీక్షించిన కలెక్టర్

నవతెలంగాణ-సిద్దిపట కలెక్టరేట్

మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా నిర్మించిన మరుగుదొడ్లు, డైనింగ్ హాల్లను వెంటనే ఉపయోగంలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సిద్దిపేట శాసనసభ నియోజకవర్గం పరిధిలోని మండలాల ఎంఈఓలు, ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి మొదటి విడత మన ఊరు-మనబడి కార్యక్రమం ద్వారా చేపట్టిన పాఠశాల అభివృద్ధి నిర్మాణాల ప్రగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేసేందుకు మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో నిర్మాణ సంబంధమైన అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. మన ఊరు మనబడి పనుల పురోగతిపై రాష్ట్ర మంత్రి తన్నీరు హరీష్ రావు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. కోట్లాది రూపాయలను వెచ్చించి చేపట్టిన నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు. నిర్మాణ వివిధ దశల్లో ఉన్న పనులను జిల్లా విద్యాశాఖ అధికారులు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపి త్వరగా పూర్తి అయ్యేలా పర్యవేక్షించాలన్నారు. నిర్మాణం పూర్తయిన డైనింగ్ హాల్లు, మరుగుదొడ్లను వెంటనే ఉపయోగంలోకి తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాల సుందరీకరణకు ఇది మంచి అవకాశమని, నిధులు అందుబాటులో ఉన్నచోట పాఠశాల సుందరీకరణకు అధిక ప్రాధాన్యతనివ్వాలన్నారు. ఎస్టిమేట్ ప్రకారం





నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్ ఇఇ శ్రీనివాస్ రెడ్డి, పిడి డిఆర్డిఓ చంద్రమోహన్ రెడ్డి, నియోజకవర్గ పరిధిలోని పంచాయతీరాజ్ డిఇలు, ఏఈలు, ఎంపీడీవోలు, ఎంఈఓలు, ఈజీఎస్ ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాలకు అలుగు పారుతున్న పాండవుల చెరువు





నవతెలంగాణ -గజ్వేల్

గత పది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గజ్వేల్ ప్రాంతంలో చెరువు కుంటలు నిండి అలుగు ఎల్లుతున్నాయి. ఇందులో భాగంగానే గజ్వేల్ పట్టణంలో ఉన్న పాండవులు చెరువు మత్తడి పారడంతో స్థానికులు చెరువు వద్దకు చేరి సందడి చేశారు. మత్స్య కార్మికులు ఇతరులు జాలర్లకు అక్కడికి చేరుకొని పెద్ద పెద్ద చేపలను పట్టుకున్నారు. మత్స్య కార్మికులకు చెందాల్సిన సంపద పూర్తిగా



ఇతరులకు చెందడంతో వాటిని నమ్ముకున్న మత్స్య కార్మికులకు ఆర్థికంగా నష్టపోతారని ఆవేదన చెందారు. గజ్వేల్‌లో పాండవులు చెరువు వద్ద ఉదయం నుంచి ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి చెరువును సందర్శించారు. గజ్వేల్ మున్సిపల్ పరిధిలో పలు వార్డులో వర్షం నీరు చేరి చెరువులను తలపిస్తున్నాయి. అదేవిధంగా ప్రజ్ఞాపూర్ చెరువులో కూడా భారీగా నీరు చేరుతుంది.

పాండవుల చెరువును సందర్శించిన మున్సిపల్ చైర్మెన్

వరుసగా కురుస్తున్న వర్షాలకు పట్టణంలోని పాండవుల చెరువు నిండు



కుండలా మారి మత్తడి పారుతున్న సందర్భంగా గురువారం మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలకు చెరువులు, కుంటలు నిండి పరవళ్ళు తొక్కుతున్నాయన్నారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున హరిత హరం చేపట్టడంతో పుష్కలంగా వర్షాలు కురుస్తున్నాయన్నారు. వారి వెంట వైస్ చైర్మెన్ జక్కి ఉద్దీన్, కౌన్సిలర్స్ బొగ్గుల చందు, మామిడి విద్యారాణి శ్రీధర్, షహనాజ్ సమీరు, స్టేట్ హజ్ కమిటీ మెంబెర్ జాఫర్ ఖాన్, సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు.

పాండవుల చెరువులో పెద్ద పెద్ద చేపలు

వరుసగా కురుస్తున్న వర్షాలకు పాండవుల చెరువు నుంచి అలుగు పారుతుంది. చెరువులో ఉన్న పెద్ద పెద్ద చేపలు బయటకు రావడంతో గజ్వేల్ వాసులు పాండవుల చెరువు వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకుని బయటకు వస్తున్న చేపలు పట్టుకుని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో చేప పది కిలోలకు పైగా బరువు వున్న చేపలు బయటకు రావడంతో వలలు వేసి చేపలు పట్టుకుంటున్న జనాలతో పాండవుల చెరువు దగ్గర సందడి నెలకొంది.

ఏండ్లు గడుస్తున్నా జాడలేని డబల్ బెడ్ రూమ్ ఇండ్లు

- ప్రజా సంక్షేమం పట్టని అధికారులు, నాయకులు
- బిఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు ఓం ప్రకాష్

నవతెలంగాణ-జగదేవపూర్

తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న సీఎం కేసీఆర్ సొంత నియోజకవర్గంలోని జగదేవపూర్ మండల పరిదిలోని అలిరాజపేట్, తీగుల్, పీర్లపల్లి, గ్రామంలో గురువారం బిఎస్పీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఓం ప్రకాశ్ గజ్వేల్ పార్టీ కమిటీ నాయకులతో కలసి కూలిన ఇండ్లను పరిశీలించారు. గతవారం రోజుల నుంచి కురుస్తున్న వర్షాల కారణాల కూలిపోయిన ఇండ్లను సందర్శించి వారికి ధైర్యాన్ని కల్పించారు. అంతరం పాక్షికంగా ఇండ్లు ధ్వంసమైన వారికి ఆర్థిక సహాయాన్ని అందించారు. వాళ్లకు బహుజన్ సమాజ్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 9 ఏండ్లు గడుస్తున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలో నేటికీ గుడిసెలే కనిపిస్తున్నాయని, సొంత నియోజకవర్గంలో కూడా పూర్తిస్థాయిలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం జరగలేదన్నారు. పేదవాడికి సామాన్య ప్రజలకు కనీసం గూడు కూడా సరిగ్గా లేని దుస్థితి నెలకొందని తెలిపారు. సుమారు గత వారం రోజుల నుంచి వర్షాలు కురుస్తున్నా ఏ ఒక్క అధికారిగాని, నాయకులు గాని ఇండ్లు కూలిపోయిన వారి ఇంటి దగ్గరికి వెళ్లి పరామర్శించి ధైర్యాన్ని చెప్పలేదని ఎద్దేవా చేశారు. ప్రజల ఓట్లపై ఉన్న శ్రద్ధ ప్రజల సంక్షేమం



లో లేదన్నారు. ప్రజల సంక్షేమంగా ఉంటేనే ఓటు వేయడం జరుగుతుందన్న సంగతి నాయకులు గుర్తించి ప్రజల సంక్షేమాన్ని కూడా గుర్తించాలన్నారు. ఇప్పటికైనా అధికారులు కూలిన ఇండ్ల ను పరిశీలించి నష్టపోయిన వారిని గుర్తించి ప్రభుత్వం తరపున తగిన న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. పరామర్శించిన వారిలో గజ్వేల్ నియోజకవర్గ కమిటీ నాయకులు ఉన్నారు.

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు.. పొంగిపొర్లుతున్న వాగులు చెరువులు చెక్‌డ్యాములు

నవతెలంగాణ-మద్దూరు

గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మద్దూరు, దూల్మిట్ట మండలంలోని వాగులు. చెరువులు, చెక్ డ్యాములు, పొంగిపొర్లుతున్నాయి. చెరువు వాగులు కల్వర్టుల పైనుంచి నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో చేర్యాల సిఐ సత్యనారాయణ రెడ్డి, మద్దూరు ఎస్సై నారాయణ, దూల్మిట్ట సర్పంచ్ దుబ్బుడు దీపిక వేణుగోపాల్ రెడ్డి దూల్మిట్ట బైరాన్ పల్లి చెక్ డాం వద్ద రాకపోకలు నిలిపివేశారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాల్లోని స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి రోడ్లు దాటనివ్వని కల్వర్టు దగ్గర గ్రామపంచాయతీ ట్రాక్టర్లు అడ్డుపెట్టి పోలీస్ బందోబస్తు నిర్వహించారు. సలాక్ పూర్ నుంచి ముస్త్యాల వెళ్లే దారిలో ఉన్న కల్వర్టు పై నుంచి నీరు ఉధృతంగా ప్రవహిస్తూ ఉండడంతో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు వంగ భాస్కర్ రెడ్డి రోడ్డుపై





గ్రామపంచాయతీ ట్రాక్టర్ పెట్టి ప్రజలను వారి ప్రాంతాలకు పంపించాడు అదేవిధంగా అన్ని గ్రామాలలో స్థానిక సర్పంచులు రోడ్లపై ఉన్న కల్వట్ల దగ్గర ప్రమాద హెచ్చరికలు జారీ చేస్తూ ప్రజలను అప్రమత్తం చేశారు.

రైతులు విత్తనాలు శుద్ధి చేసుకోవాలి

నవతెలంగాణ-మర్కుక్



కూరగాయ పంటలలో విత్తన శుద్ధి ఏలా చేసుకోవాలో, సమగ్ర సస్యరక్షణ పద్ధతులలో తక్కువ ఖర్చులో అధిక దిగుబడి ఎలా సాధించాలో సస్యరక్షణ అధికారి సునీత రైతులకు అవగాహన కల్పించారు. గురువారం కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం వారి ఆధ్వర్యంలో మండలంలోని పాతూరు గ్రామంలో పొలంబడి కూరగాయల పంటలలో ప్రారంభించారు. ఈ పొలంబడి కార్యక్రమం 14 వారాలు పాటుగా గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. చీడపీడల నివారణ జీవ శిలీంద్రాలను ఉపయోగించి ఎలా నివారించాలో వివరించారు. అనంతరం శ్వేత, సుధా సహాయ సస్యరక్షణ అధికారులు విత్తన శుద్ధి ఎలా చేయాలో చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రజినీకాంత్, పట్టు ,ఉద్యాన వన శాఖ డివిజన్ అధికారి సౌమ్య ,గ్రామ సర్పంచ్ ఉప్పరి అరుణ నర్సింలు, రైతులు కనకయ్య నవీన్, కుమార్ ,శ్రీను, తదితరులున్నారు.

శిథిలావస్థలకు చేరిన గృహాలను ఖాళీ చేయాలి

- మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్

నవతెలంగాణ-సిద్దిపేట

భారీ నుంచి అతి భారీ వర్షపాతం ఉన్నందున పట్టణ ప్రజలు ఎవరు శిథిలావస్థకు చేరిన గృహాలలో ఉండకూడదని మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ సూచించారు. పట్టణంలో వర్షం కారణంగా ఎక్కడైనా నీరు నిలిచాయా అని కమిషనర్ నాసర్ పుర, భరత్ నగర్, పాత ఫిష్ మార్కెట్, 23వ వార్డులో శివాలయం ప్రాంగణం, బస్ స్టాండ్ ప్రాంతం, విక్టరీ చౌరస్తా, ఎర్ర చెరువు పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి హరీష్ రావు ఆదేశాల మేరకు సిద్దిపేట సిబ్బంది అంతా అప్రమత్తంగా ఉండాలని, ఫుట్ పాత్‌కు, రోడ్డుకు మధ్య గల చూట్ డ్రైన్‌లలో నీరు



నిలిచిపోకుండా చూడాలని శానిటరీ ఇన్స్‌పెక్టర్ సతీష్‌ను ఆదేశించారు. పట్టణ ప్రజలకు వర్షాల కారణంగా ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే కంట్రోల్ రూం నంబర్ 9505507248 కి కాల్ చేయాలన్నారు. ఆయనతో పాటు మున్సిపల్ శానిటరీ ఇన్స్‌పెక్టర్ సతీష్, సిబ్బంది పాల్గొన్నారు

నవతెలంగాణ

ఘనంగా మాజీ ఎమ్మెల్యే వర్ధంతి వేడుకలు

నవతెలంగాణ-చేర్యాల



కురుమ సంఘం నాయకులు, విద్యాశాఖ పార్లమెంటరీ సెక్రెటరీ,మాజీ ఎమ్మెల్యే బట్కిరి కృష్ణ 3వ వర్ధంతిని పురస్కరించుకొని కురుమ యువ చైతన్య సమితి సిద్దిపేట జిల్లా ఆధ్వర్యంలో గురువారం చేర్యాల మండల కేంద్రంలోని గౌతమి గురుకుల, ఎస్సీ బాలుర పాఠశాల ల పేద విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కేవైసీఎస్ రాష్ట్ర కార్యదర్శి మీస సత్యనారాయణ, మండల అధ్యక్షులు అందె అశోక్, కురుమ సంఘం మండల నాయకులు ఒగ్గురాజు, గౌతమి పాఠశాల ప్రిన్సిపల్ రామగల్ల అంజయ్య, కురుమ సంఘం నాయకులు నంగి కనకయ్య, ఈరి భూమయ్య, విద్యార్థి సంఘం నాయకుడు బంగారు ప్రేమ్ కుమార్, మల్లేశం, రాజు, భాస్కర్ పాల్గొన్నారు.

డీహెచ్ పీఎస్ మండలాధ్యక్షుడిగా రొడ్డ చరణ్

నవతెలంగాణ-బెజ్జంకి



దళిత హక్కుల పోరాట సమితి(డీహేచ్ పీఎస్) మండలాధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన రొడ్డ చరణ్ గురువారం నియామకమైయ్యారు.తనపై నమ్మకంతో మండలాధ్యక్షుడి నియామకానికి సహకరించిన జిల్లాధ్యక్షుడు వేల్పుల శ్రీనివాస్,జిల్లా సహయ కార్యదర్శి బోనగిరి రూపేశ్ కు రొడ్డ చరణ్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా రొడ్డ చరణ్ ను ఏఐవైఎఫ్ మండలాధ్యక్షుడు దొంతరవేణి మహేశ్ మర్యాదపూర్వకంగా కలసి శాలువా కప్పి సన్మానించారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-తొగుట



కాన్గల్ గ్రామానికి చెందిన ముడికె ఆగయ్య మరణించిన విషయం తెలుసుకున్న గురువారం దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి వారి కుటంబసభ్యులను పరామర్శిం చారు.ఈ కార్యక్రమంలో ఎంపీపి గాంధారి లతా నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్కం స్వామి, కాన్గల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి,తొగుట మండల యూత్ అధ్యక్షుడు స్వామి యాదవ్,మాజీ ఎంపీటీసీ పిట్ల సత్తయ్య, రేపాక తిరుపతి, సీనియర్ నాయకులు కార్యక ర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహమ్మద్ నయ్యర్ గోరి బాబా చేతిలో మోసపోయాం

పోలీసులను ఆశ్రయించిన బాధితులు



నవతెలంగాణ - చేగుంట

'మీ ఇంట్లో గుప్త నిధులు ఉన్నాయి. అందువల్లే మీరు అనారోగ్యాల పాలవుతున్నారు. మీరు వెంటనే ఇక్కడున్న ఆస్తి అమ్మి నా వెంట వస్తే హైదరాబాదులో ఇల్లు ఇప్పిస్తా. మీ కుమారుడికి జాబు పెట్టిస్తా' అని నయ్యర్ గోరి బాబా చెప్పిన మాటలకు మోసపోయిన ఓ కుటుంబం గురువారం చేగుంట పోలీసులను ఆశ్రయించి తమకు న్యాయం చేయాలని కోరారు. వివరాల్లోకి వెళ్తే... ఖమ్మం జిల్లా చింతకాని మండలం లచ్చగూడెం గ్రామానికి చెందిన షేక్ ఖాసిం సాబ్, భార్య బేగంబీ, కుమారుడు నవాబ్, తమ రెండో కుమార్తె అల్లుడు షేక్ మహమ్మద్ ద్వారా మెదక్ జిల్లా చేగుంట మండలం మక్కరాజుపేట గ్రామానికి చెందిన మహమ్మద్ నయ్యర్ గోరి బాబా పరిచయమయ్యాడు. మీ కుమారుడి వైవాహిక జీవితం బాగుండాలంటే జీహెచ్ఎంసీ, డీఆర్డీఏలో నాకు తెలిసిన వారు చాలామంది ఉన్నారని, ఉద్యోగం ఇప్పిస్తానని, బాబా ముసుగులో మాయమాటలు చెప్పి ఉద్యోగం పేరిట రూ.15 లక్షలు మొదట తీసుకున్నాడు. మీ ఇంట్లో గుప్త నిధులు ఉన్నాయని, ఇందువల్ల మీరు తరచూ అనారోగ్యాల పాలవుతున్నారని, మీకున్న ఐదు ఎకరాల 17 గుంటలు మొత్తం అమ్మితే వచ్చిన డబ్బులతో హైదరాబాద్ బేగంపేటలో ఇల్లు ఇప్పిస్తానని నమ్మ పలికాడు. మహమ్మద్ నయ్యర్ గోరి బాబా మాటలు నమ్మి షేక్ ఖాసిం సబ్ కుటుంబ సభ్యులు తనకున్న ఆస్తిని ఎకరాకు రూ,30 లక్షల చొప్పున 5 ఎకరాల 17 గుంటల ఆస్తిని అమ్ముకున్నారు. మొత్తం డబ్బులు మహమ్మద్ నయ్యర్ గోరి చేతిలో పెట్టమని సుమారు రూ,1, 30 లక్షల రూపాయలు పూర్తిగా మోసపోయాం అని, జరిగిన విషయాన్ని ఎవ్వరికీ చెప్పొద్దని బెదిరిస్తున్నాడు. అతని చేతిలో మోసపోయామని గ్రహించి ఎస్సై ప్రకాష్‌గౌడ్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బీఆర్ఎస్‌కు రాజీనామా లోచనలో జెడ్పీటీసీ!

- పార్టీ మారే ఆలోచనలో నిజాంపేట జెడ్పీటీసీ
- రహస్యంగా ఆత్మీయులతో ప్రత్యేక సమావేశం
- దశాబ్ది ఉత్సవాలకు ఆత్మీయ సమ్మేళనాలకు ఆహ్వానం లేకపోవడం
- అభివృద్ధికి ఎమ్మెల్యే సహకరించకపోవడంతో పార్టీ విడనున్న జెడ్పీటీసీ

నవతెలంగాణ - నిజాంపేట



నిజాంపేట బీఆర్ఎస్ జెడ్పీటీసీ పంజా విజయ్‌కుమార్ రాజీనామా యోచనలో ఉన్నట్లు అతని సన్నిహితుల ద్వారా తెలిసింది. రహస్యంగా తన సన్నితులతో సమావేశం ఏర్పాటు చేసుకున్నట్లు సమాచారం. ఎమ్మెల్యే గ్రూపు కార్యకర్తలు అడుగడుగునా అవమానాలకు గురి చేస్తున్నారని బీఆర్ఎస్‌లో చురుగ్గా పాల్గొంటూ కార్యకర్తలను కాపాడుకుంటూ వస్తున్న పంజా విజయ్‌కుమార్ సన్నిహితులు పేర్కొంటున్నారు. గ్రూప్ రాజకీయాల కారణంగా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు తెలిసింది. ఈ మధ్యకాలంలో దశాబ్ది ఉత్సవాలు, ఆత్మీయ సమ్మేళనాలకు జెడ్పీటీసీ పంజా విజయ్‌కుమార్‌కు ఆహ్వానం లేకపోవడంతో పొమ్మన లేక పొగ పెట్టడంలా వ్యవహరించారు. దశాబ్ధి ఉత్సవాలల్లో ప్రోటోకాల్ పాటించకపోవడం, అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వ లేకపోవడం లాంటివి జరుగుతున్నాయి. అదేవిధంగా నిజాంపేట మండల అభివృద్ధి కోసం నిదులు మంజూరుకు కృషి చేసి వాటి ప్రోసిడింగ్‌లు ఇప్పించిన్నప్పటికి వాటిని రద్దు చేయించడంలో ఎమ్మెల్యే కీలకపాత్ర పోషించడం జరిగిందని ఆయన సన్నిహితులు పేర్కొన్నారు. మండల ఏర్పడినప్పటి నుంచి మండల సర్వసభలో సమావేశంకు హాజరుకాకపోవడం దీనిలో భాగమే. స్థానిక ఎమ్మేల్యేగా గెలిపించినప్పటి నుంచి ఎలాంటి అభివృద్ధి పనుల కోసం కృషి చేయకుండా.. అనగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కస్తూర్బా హాస్టల్, జూనియర్ కాలేజ్, మోడల్ స్కూల్, 104 డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, 5000 మెట్రిక్ టన్నుల గోదాం, వీటిని కట్టించకుండా, తన స్వంత ప్రయోజనాల కోసం కృషి చేస్తుందని ఆయన పలు మార్లు మీడియా సమావేశా లలో ఆరోపించారు. నిజాంపేట మండల ప్రజలకు సౌకర్యంగా రామాయంపేట రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని ప్రజల కోరిక మేరకు రెండు సంవత్సరాల నుండి మొరపెట్టు కున్నప్పటికీ పట్టించుకోవడంలేదని, తాను మండల అభివృద్ధి కోసం హర్నీషలు కృషి చేస్తున్న తనని గుర్తించపోవడంతో పాటు చేస్తున్న అభివృద్ధి పనులకు అడ్డు తగలడంతో ఆయనను చాలా బాధించిందని సన్నిహితులు తెలిపారు. ఈ మధ్య కాలంలో నిజాంపేట నుంచి నస్కల్ వెళ్ళే రోడ్డు పూర్తిగా గుంతలమాయం కావడంతో పలుమార్లు సర్వసభలలో సమావేశంలో చర్చించిన నాయకులు, అధికారులు పట్టించుకోకపోవడం ప్రతి పక్షాలకు తావునివ్వకుండా పాదయాత్ర చేయడం జరిగింది. అదేవిధంగా మండల కేంద్రంలో 104 డబుల్ బెడ్ రూమ్‌లు మంజూరు అయ్యినప్పటికి వాటికి మంత్రి హరీష్ రావు భూమి చేశారు. కాని వాటిని ఇప్పుడు జీఎస్టి పేరుతో రద్దుచేశారు. అలాగే మండలలలోని కల్వకుంట, చల్మెడ, నందిగామ గ్రామాల్లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్‌లు మూడు సంవత్సరాలు జరిగిన నేటికి లబ్ధిదారులకు అందించలేకపోయ్యారని ఆయన పలుమార్లు తెలిపారు.

చల్మెడ గ్రామంలో శ్రీ తిరుమల స్వామి దేవాలయంలో ఆయల కమిటీ చైర్మన్, రామాయంపేట మార్కెట్ కమిటీ నియమించడం స్థానిక జెడ్పీటీసీకి సంప్రదించకుండా చేయడం ఆయనను అవమానించిన్నట్లుగా భావించి పార్టీకి దూరం అవుతున్నట్లు విశ్వస సమాచారం. ఎన్ఆర్ఐ కోనసాగుతూ మండలంలోని పలు పాఠశాలను దత్తత తీసుకొని విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమం చేసి ప్రత్యేక వాలింటీర్లను ఏర్పాటు చేసి, మండలంలోని నిరూపేద ఎన్నో విదాలుగా ఆర్థిక సహయం అందచేశారు. కాని మండల అభివృద్ధి కోసం తన ఉద్యోగానికి రాజీనామా చేయడం కూడా జరిగింది. పార్టీలో మాత్రం తనకు సరైన గుర్తింపు లేకపోవడంతో, గ్రూప్ రాజకీయాతో ఇబ్బందుల గురై తాను పార్టీకి రాజీనామా చేస్తున్న విశ్వసనీయ సమాచారం.

భారీ వర్షాలకు కూలిన ఇల్లు





- గర్భస్థ శిశువు మృతి
- పరామర్శించిన ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి
- మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

నవ తెలంగాణ మెదక్ టౌన్

జిల్లా కేంద్రమైన పట్టణంలో భారీ వర్షాలకు మిలిటరీ కాలనీలోని ఇల్లు కూలి గర్భిణీపై పడడంతో గర్భస్థ శిశువు మృతి చెందింది. గర్భిణీతో పాటు ఆమె తల్లికి తీవ్ర గాయాలయ్యాయి. కాలనీ చెందిన మహమ్మద్ సర్వర్ ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. సర్వర్‌కు భార్య సుల్తానా ముగ్గురు కూతుర్లు ఉన్నారు. మొదటి కూతురు యాస్మిన్ సిద్దిపేటకు పెళ్లి చేసి ఇవ్వగా మొదటి కానుపు కోసం తల్లిగారింటికి వచ్చింది. భారీ వర్షాల కారణంగా ఇంటి పైకప్పుతో పాటు గొడ కూలడంతో ఇంట్లో నిద్రిస్తున్న గర్భిణీపై పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ ఆసుపత్రి కి తరలించారు. అప్పటికి గర్భస శిశువు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆపరేషన్ చేసి శిశువును తొలగించినట్లు తెలిపారు. కాగా ఆమె తల్లి చాంద్ సుల్తానాకు సైతం గాయాలవడంతో మెదక్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పరామర్శించారు. గృహ లక్ష్మీ పథకం కింద మూడు లక్షలు మంజూరు చేయిస్తానని తెలిపారు. హైదరాబాద్ హాస్పిటల్ చికిత్స పొందుతున్న గర్భిణీ విషయం ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి తెలుసుకున్నారు. మెదక్ పట్టణంలోని మిలిటరీ కాలనీలో ఆటో డ్రైవర్ సర్వర్ ఇంటి గోడ కూలి గర్భిణీ పై పడ్డ విషయం తెలుసుకున్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు వారి కుటుంబాన్ని పరామర్శించారు. తక్షణ సాయం కింద రూ.లక్ష చెక్కును బాధ్యత కుటుంబానికి అందజేశారు.

వర్షానికి కూలిన ఇల్లు

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

మండల పరిధిలోని రావురూకుల గ్రామంలో ఎర్పుల దుర్గవ్వ వారం రోజులు నుంచి అకాల వర్షం కారణంగా ఇల్లు కూలిందని సర్పంచ్ కవిత రవీందర్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గత వారం రోజులు గా కురుస్తున్న వర్షాలకు ఇల్లు కూలిపోయిందన్నారు. ముందస్తు సమాచారం ఇవ్వడంతో తాత్కాలికంగా అంబేద్కర్ భవనంలో నివాసం ఏర్పర్చామన్నారు. గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండరాదని అన్నారు. ఏ సమస్య వచ్చినా ముందుగా సమాచారం ఇవ్వాలని అన్నారు. వార్డు సభ్యులు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లు

నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పలు గ్రామాలలో గురువారం కురిసిన వర్షానికి సుమారు 16 పెంకుటిల్లు పాక్షికంగా కూలినట్లు మర్కుక్ తహసీల్దారు భాగ్యరేఖ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత పదిరోజులు గా కురిస్తున్న వర్షానికి పెంకుటిల్లలో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,పాక్షికంగా కూలిన ఇండ్లలో నివసిస్తున్నవారు ప్రత్నామ్యాయంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.మర్కుక్ ,గంగాపూర్-యూసుప్ ఖాన్ పల్లి గ్రామాలలో కూలిన ఇండ్లను సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, గడ్డం ప్రసాద్ లు పరిశీలించి, బాధితులకు పలు సలహాలు సూచనలు చేశారు

వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ- కొండాపూర్

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజల అప్రమత్తంగా ఉండాలని కొండాపూర్ ఎస్ఐ కె.వినయ్‌కుమార్ గురువారం తెలిపారు. వర్షానికి తడిసిన విద్యుత్ స్తంభాలను తాకకూడదన్నారు.

శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులు బావుల వద్ద మోటార్లను వేసే ముందు తడిసిన స్టాటర్లు, బాక్సులను ఫీజులను చేతులతో తాకరాదని హెచ్చరించారు. వాహనదారులు కల్వర్టులు, బ్రిడ్జిలు, వాగులో నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నప్పుడు వాహనాలతో దాటడానికి సాహసం చేయకూడదన్నారు. అత్యవసరమైతే 100కు ఫోన్ చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

విద్యార్థి సంఘాలు మీడియా వాళ్లను కస్తూర్బా మోడల్ స్కూల్‌లోకి రావొద్దని తీసుకొచ్చిన సర్క్యులర్‌ను వెనక్కి తీసుకోవాలి



- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్

నవతెలంగాణ-సంగారెడ్డి

విద్యార్థి సంఘాలు, మీడియాను కస్తూర్బా మోడల్ స్కూల్‌లోకి రానివ్వొద్దని తీసుకొచ్చిన సర్క్యులర్‌ను వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికారులు విద్యాసంస్థలోకి వెళ్లి సందర్శించే దాఖలు లేవన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు కొమ్ముకాస్తూ వారికిచ్చే టైం ప్రభుత్వ విద్యా సంస్థలపై దృష్టి పెట్టి సమస్యలు పరిష్కరిస్తే విద్యార్థి సంఘాలు అక్కడికి పోవాల్సిన అవసరం లేదన్నారు. విద్యాశాఖ అధికారి మొండిగా వ్యవహరిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నవీన్, మోహన్, శ్రీకాంత్, రజనీకాంత్, అఖిల్, రవి, హరీష్ ఉన్నారు.

కిసాన్ సేవ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- మాజీ మంత్రి పి.బాబూమోహన్



నవతెలంగాణ-జోగిపేట

దేశవ్యాప్తంగా ఉన్న ఎరువుల రిటర్న్ షాపులను ప్రధానమంత్రి కిసాన్ సేవా కేంద్రాలుగా మార్చుతున్నందున రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు, మాజీ మంత్రి పి.బాబూమోహన్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశ వ్యాప్తంగా తొలి విడతగా 1.25 లక్షలు, తెలంగాణలో 4 వేల కిసాన్ సేవా కేంద్రాలు అందుబాటులో ఉంటాయన్నారు. ఒకే దేశం ఒకే ఎరువు అనే నినాదంతో భారత్ బ్రాండ్ పేరుతో ఎరువుల సరఫరా అమల్లోకి వస్తుందన్నారు.రైతులకు ఎరువులు, విత్తనాల కొరత ఉండకూడదనే ఉద్దేశ్యంతో కేంద్రం ప్రభుత్వం ఈ కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. వీటి పర్యవేక్షణ కేంద్ర ప్రభుత్వమే చూసుకుంటుందన్నారు. రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలను సబ్సిడీతో అందుతాయి అన్నారు. రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా 14 విడుతలుగా 8.5 కోట్ల మంది రైతులకు నిధులు విడుదల చేయనున్నారు. తెలంగాణలో 39 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి నిధులు జమవుతాయన్నారు. రైతుల సంక్షేమమే మోడీ ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. అంతకుముందు జోగుపేటలో కిసాన్ సేవా కేంద్రంలో స్థానిక బిజెపి నాయకులు శ్రీనివాస్, నవీన్, సాయి, సుమన్, శివశంకర్, కేంద్రం ఇన్చార్జి సురేష్ లు కిసాన్ కి బాత్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కృష్ణ, డేనియల్‌కు ఘనంగా వీడ్కోలు



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా పోలీసు సాయుధ దళం (ఏ ఆర్ హెడ్ క్వాటర్) సంగారెడ్డిలో అడ్మిన్ ఆర్ఐగా విధులు నిర్వహించిన ఎస్.కృష్ణ కామారెడ్డి జిల్లాకు, ఎంటీఓగా విధులు నిర్వహించిన ఆర్ఐ కేపీ డానియోల్ సైబర్ సిటీకి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఎస్పీ ఎం.రమణకుమార్ ఆర్ఐలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.అశోక్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఇ.కళ్యాణి, ఎ.ఆర్ డియస్పి జనార్ధన్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్స్ రమేష్, ఆర్.ఐలు రామరావ్, రాజశేఖర్ రెడ్డి, ఎ.ఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

నవతెలంగాణ-కోహీర్

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఎస్ఐ సురేష్ సూచించారు. మండలంలోని పీచెర్యాగడి తండాలో సర్పంచ్ చందర్‌నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎస్ఐ సురేష్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రవికిరణ్ మాట్లాడుతూ దురలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు జె రవికిరణ్, సబ్ ఇన్స్పెక్టర్ సురేష్, పిచార్యాగడి సర్పంచ్ చందర్ నాయక్, రాథోడ్ రవి, నాయకులు మున్న, దయ, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

క్రైస్తవులకు స్మశానవాటిక స్థలం కేటాయింపు



నవతెలంగాణ-సంగారెడ్డి

హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ హాల్‌లో సంగారెడ్డి పట్టణానికి చెందిన 6 ఎకరాల క్రిష్టియన్ స్మశానవాటిక స్థలం పత్రాలను చింతా ప్రభాకర్, ఎమ్మెల్సీ రాజేశ్వర్ రావుతో కలిసి మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా గురువారం క్రిష్టియన్ మతపెద్దలకు అందజేశారు. స్మశాన వాటిక స్థలం కోసం ఎంతగానో కృషి చేసిన చింతా ప్రభాకర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పాస్టర్స్ కేఆర్ జాన్, పాల్, జాన్ భాస్కర్, సురేష్, అమృత్ రాజ్, ఆశీర్వాదం, భాస్కర్, కుమార్, సంగారెడ్డి క్రైస్తవ సంఘం జిల్లా అధ్యక్షులు సంగం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండండి

- రోజంతా ముసురు.. పొర్లుతున్న వాగులు



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని చెనిగేపల్లి గ్రామంలో జోరు వర్షంతో చెరువు పొర్లుతోంది. రేజింతల్-ఎల్గోయి రోడ్డులో బ్రిడ్జ్ పైనుంచి నీరు పారుతుండడంతో ఇరిగేషన్ డీఈ జనార్దన్ గురువారం పరిశీలించారు. మండలంలో గురువారం వర్షపాతం 27 మిల్లీమీటర్లు నమోదైనట్లు తెలిపారు. వర్షాల కారణంగా చెరువులు, కల్వర్టు వద్దకు వెళ్లకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతు చేయాలి

- బీఆర్ఎస్ నాయకులు వై.నరోత్తం



నతెలంగాణ-జహీరాబాద్

వర్షాలతో దెబ్బతిన్న రోడ్లకు తక్షణం మరమ్మతు చేయాలని బీఆర్ఎస్ నాయకులు వై.నరోత్తం అధికారులకు విజ్ఞప్తి చేశారు. గురువారం పట్టణంలోని పలు కాలనీలను సందర్శించి పరిశీలించారు. కొన్ని కాలనీల్లో వర్షపు నీరు భారీగా చేరి చెరువులను తలపిస్తున్నాయని తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఆయా వార్డుల మాజీ కౌన్సిలర్లు, టిఆర్ఎస్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

జోగిపేట మున్సిపాలిటీలో వార్డుల్లో పరిశీలన



నవతెలంగాణ-జోగిపేట

ఆందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని 10, 11,12,13 వార్డుల్లో మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య, కౌన్సిలర్ కురబోయిన నాగరాజు, కమిషనర్ తిరుపతి, వార్డు నాయకులు ప్రవీణ్, మున్సిపల్ సిబ్బంది గురువారం ఆయా వార్డుల్లో తిరిగి ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. భారీ వర్షం కారణంగా పాత ఇండ్లు కూలి పోయే ప్రమాదం ఉందని, ఇండ్లలో వున్న వారు వెంటనే వెరె ఇండ్లకు మారాలని కోరారు. ఎవరికైనా ఎక్కడైనా ఉండనికి ఇబ్బంది వుంటే వారికి పునరావాస కేంద్రం లో ఉండడానికి ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు.

హాస్టల్ సమస్యలు గాలికి వదిలేసిన రాష్ట్ర ప్రభుత్వం

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్



నవతెలంగాణ-జహీరాబాద్

ఎస్ఎఫ్ఐ మోటార్ సైకిల్ యాత్ర సందర్భంగా వచ్చిన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని జిల్లా కార్యదర్శి రమేష్ తెలిపారు. ఎస్ఎఫ్ఐ మోటార్ సైకిల్ యాత్ర ముగింపు సభలో గురువారం ఆయన మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై మోటార్ సైకిల్‌యాత్ర నిర్వహించినట్లు తెలిపారు. బీసీ, మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు లేవన్నారు. మరుగుదొడ్లు టాయిలెట్స్ సరిపడా లేక చాలీచాలని గదుల్లో విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. కస్తూర్బా పాఠశాల విద్యార్థులకు ఇప్పటివరకు నోట్ బుక్స్ రాలేదన్నారు. 2020 నుండి కాస్మోటిక్ చార్జీలు రాలేవన్నారు. ఝరాసంగం స్కూల్‌లో 400 మంది విద్యార్థులు ఉంటే 12 గదులు మాత్రమే ఉన్నాయని అన్నారు. వారికి టాయిలెట్స్ మరుగుదొడ్లు సరిపడా లేవన్నారు. హాస్టళ్లలో భోజనం మంచిగా పెట్టడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వ విద్యా సంస్థల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు హరీష్, రాఘవేంద్ర, ప్రసాద్, విష్ణువర్ధన్,గణేష్,నితిన్, తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఏపీవో కిషన్‌పై తప్పుడు ఆరోపణలు మానుకోవాలి

- ఎంపిడిఓ ఆఫీసు ఎదుట దళిత ప్రజా సంఘాల ఆందోళన



నవతెలంగాణ-తొగుట

దళిత అధికారి కిషన్‌పై తప్పుడు ఆరోపణలు చేసిన చందాపూర్ సర్పంచ్ బొడ్డు నర్సింలు తన పద్ధతి మార్చుకోవాలని వివిధ దళిత, ప్రజా సంఘాల నాయకులు హెచ్చరించారు. గురువారం ఏపీవో కిషన్‌పై కించపరిచేలా మాట్లాడిన చందాపూర్ సర్పంచ్ బొడ్డు నర్సింలుకి వ్యతిరేకంగా ఎంపీడీవో కార్యాలయం ఎదుట దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించి ఎంపీడీవో కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత ప్రజా సంఘాల నేతలు పి.శంకర్, అందే ప్రవీణ్, కాసర్ల యాదగిరి, శ్రీకాంత్, ప్రశాంత్ మాట్లాడుతూ చందాపూర్ సర్పంచ్ బొడ్డు నర్సింలు దళిత అధికారిని ఎంపీడీఓ డ్రైవర్ అని కించపరిచేలా మాట్లాడటం సిగ్గు చేటని మండిపడ్డారు. రాజకీయ ఆధిపత్యం కోసం కొంతమంది నాయకుల రాజకీయ స్వలాభం కోసం సక్రమంగా విధులు నిర్వర్తిస్తున్న దళిత అధికారులను మానసికంగా వేధిస్తున్నారని ఆరోపించారు. కొంతమంది వ్యక్తుల చేతుల్లో బొడ్డు నర్సింలు పావుగా మారొద్దని హితవు పలికారు. మండలంలో జరుగుతున్న పనుల్లో ఏపివో నిర్లక్ష్యం వహిస్తున్నాడని, ఆఫీస్ వేళల్లో హాజరు కావడం లేదని సర్పంచ్ పైస్థాయి అధికారులకు ఆరోపణలు చేశాడన్నారు. అధికారులు సక్రమంగా పనులు చేయకుండా, ఆఫీసుకు హాజరవకుండా జిల్లాలో అభివృద్ధి పనులు బాగా జరుగుతున్న మండలాల జాబితాలో తొగుట మండలం 5వ స్థానంలో ఎలా నిలిచిందని ప్రశ్నించారు. విధులు సక్రమంగా నిర్వర్తించే అధికారులను మరీ ముఖ్యంగా దళిత అధికారులను వీరి మాటలు విననందుకు అనేక తప్పుడు ఆరోపణలు చేస్తూ బదిలీలు చేపించిన ఘనత వారికే దక్కిందని, తక్షణమే చందాపూర్ సర్పంచ్ తన పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. ఒకరిని విమర్శించే ముందు తన ఊరిలో తాను చేసిన అభివృద్ధి ఏంటో కూడా సమాధానం చెప్పాలని స్పష్టం చేశారు. ఏపీఓ కిషన్ కొన్ని సంవత్సరాలుగా తొగుట మండలంలో విధులు నిర్వహిస్తుంటే ఎప్పుడూ తనపై రాని ఆరోపణలు ఇప్పుడే ఎందుకు వచ్చాయో, దీని వెనకాల ఎవరు ఉన్నారో సర్పంచ్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తక్షణమే తప్పుడు ఆరోపణలు చేసిన చందాపూర్ సర్పంచ్ బేషరతుగా క్షమాపణలు చెప్పాలని లేనిపక్షంలో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శులు మెట్ల శంకర్, స్వామి,అందె భూపాల్, న్యాయవాదులు విజయ్ కుమార్, ఐరేని రాజకుమార్, సురేష్, పోశయ్య ,ప్రవీణ్ కుమార్, ప్రశాంత్ తదితర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మంత్రి కృషితో యువకులకు డ్రైవింగ్ లైసెన్స్ పంపిణీ

- మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



నవతెలంగాణ -గజ్వేల్

మంత్రి తన్నీరు హరీష్ రావు ఆదేశాల మేరకు మొదటి విడతలో అహ్మదీపూర్ గ్రామానికి చెందిన 77 మంది యువతీ, యువకులకు మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ గురువారం లర్నింగ్ లైసెన్సులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో మంత్రి హరీష్ రావు సొంత ఖర్చులతో యువతకు లైసెన్స్‌లు ఇప్పించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రికి నియోజకవర్గ ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి అవకాశాలు యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. వారి వెంట ప్యాక్స్ డైరెక్టర్ చాడ శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నిజామోద్దీన్, అహ్మద్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శిగా మొహ్మద్ అజ్గర్



నవతెలంగాణ-గజ్వేల్

సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ జిల్లా కార్యదర్శిగా మహ్మద్ అజ్గర్‌ను నియమించారు. ఈ మేరకు పిసిసి కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బాల కృష్ణ రెడ్డి గురువారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అజ్గర్ మాట్లాడుతూ రానున్నది రైతు రాజ్యమని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో నంగునూరు మండల్ కాంగ్రెస్ అధ్యక్షులు తప్పెట శంకర్, మండల ప్రధాన కార్యదర్శి ముస్త్యాల యాదగిరి, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ చెలికాని యాదగిరి, అనరాజు నాగరాజు, గందమాల యాదగిరి, జంగిటి శ్రీనివాస్,వాసిని దేవేందర్, గోపాల్ రెడ్డి, బందారం నర్సింలు, మెట్టు కిరణ్, సాయి, వడ్లకొండ పర్శరాములు పాల్గొన్నారు,

కల్వర్టు ఎత్తు పెంచాలి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మున్సిపల్ పరిధిలో ఐదో వార్డు ముత్రాజ్పల్లిలో కల్వర్టు ఎత్తు తక్కువగా ఉండడంతో వర్షం నీరు ఇండ్లల్లోకి వస్తుందని ఐదో వార్డ్ కౌన్సిలర్ శ్యామల మల్లేశం యాదవ్ అన్నారు. గురువారం మున్సిపల్ చైర్మన్ రాజమౌళి కి కార్యాలయంలో వినతి పత్రం అందించారు. గత కొంతకాలంగా వర్షాలు కురిసినప్పుడు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆమె చైర్మెన్ దృష్టికి తీసుకుపోయారు. ఇళ్లలోకి వర్షం నీరు వచ్చి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆమె చెప్పారు. కల్వర్టు ఎత్తు పెంచితే గ్రామంలోకి నీరు రాదని ఆమె తెలిపారు. దీనిపై స్పందించిన చైర్మెన్ రాజమౌళి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

కొనసాగుతున్న పీర్ల ఉత్సావాలు

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల పరిధిలోని వివిధమైన గ్రామాల్లో పీర్ల పండుగ వేడుకలు కొనసాగుతున్నాయి. హిందూ, ముస్లింలు కలిసి చేసుకునే పీర్ల పండుగ అత్యంత ప్రాధాన్యత ఉంటుంది. మండలంలోని నంగునూరు, సిద్దన్నపేట, గట్లమల్యాల, ఖాత, రాంపూర్, మగ్దుంపూర్, పాలమాకుల తదితర గ్రామాల్లో వేడుకలు ప్రారంభమయ్యాయి. ప్రజాప్రతినిధులు, కమిటీ నిర్వాహకులు పండుగకు ముస్తాబు చేశారు.

రైతులకు పీఎం కిసాన్ సహాయనిధి వరం



నవతెలంగాణ జహీరాబాద్

రైతులకు పిఎం కిసాన్ సహాయనిధి వరం లాంటిదని బిజెపి జిల్లా అధ్యక్షులు నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం పి యమ్ కిసాన్ సమ్మేళను డి డి యస్ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పి యమ్ కిసాన్ పథకం 14విడత పెట్టుబడి సహాయం కి సంబంధించిన ప్రోగ్రాం ను డి డి యస్ కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ -జి. మనోహరరెడ్డి , స్టేట్ ఎక్సక్యూటివ్ మెంబెర్ -రాంచందర్ రాజా, డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరీ జగనాథ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మొదటగా కె వి కే ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఇంచార్జి యను. స్నేహలత ముఖ్య అతిధులను ఆహ్వానించి, ప్రోగ్రాం ముఖ్య ఉదేశ్యంను వివరించారు. అసెంబ్లీ కన్వినర్ జనార్దను రెడ్డి, జిల్లా స్పోర్ట్స్ పర్సన్ సుధీరకుమార్, కిసాన్ మోర్చా వైస్ ప్రెసిడెంట్ -ప్రశాంత్ పటేల్, జనరల్ సెక్రటరీ, అశోక్, మం డల జనరల్ సెక్రటరీ ప్రభాకర్ రెడ్డి, వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు, డి డి యస్ కెవికే సిబ్బంది పాల్గొన్నారు.

తల్లిదండ్రులు మందలించారని యువకుడి ఆత్మహత్య





నవతెలంగాణ-రాయపోల్

ఏ పని లేకుండా ఖాళీగా తిరుగుతున్న యువకుడిని తల్లిదండ్రులు ఏదైనా పని చేసుకోవాలని మందలించడంతో, మనస్థాపం చెంది ఆ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాయపోల్ మండలం లింగారెడ్డి పల్లి గ్రామంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. రాయపోల్ పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రాయపోల్ మండలం లింగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన బూర్గుల అక్షయ్ (24). వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉండేవాడు. గత 12 రోజుల క్రితం తన తల్లి అంజమ్మ ఏం పని చేస్తలేవు ఏదైనా పని చేసుకోమని మందలించడంతో మనస్థాపం చెంది మండలంలోని అనాజీపూర్ గ్రామ శివారులో పెద్ద చెరువు కట్ట కింద మైసమ్మ గుడివద్దకు వెళ్లి గడ్డి మందు తాగి కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా సమాచారం అందించాడు. వెంటనే అక్కడికి చేరుకున్న కుటుంబ సభ్యులు అతడిని ద్విచక్ర వాహనం ద్వారా గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. మృతుడి తండ్రి బూర్గుల శంకర్రావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై షేక్ మహబూబ్ తెలిపారు.

రిజర్వేషన్ల వర్గీకరణ చేయకపోతే కిషన్‌రెడ్డి ఇంటి ముట్టడిస్తాం



నవతెలంగాణ-గజ్వేల్

ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించి బీజేపీ మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని గురువారం గజ్వేల్‌కు వచ్చిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ఎమ్మార్పీఎస్ బృందం కోరింది. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కో ఆర్డినేటర్ మైస రాములు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ ముంద్రాతీ కృష్ణ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు బీజేపీ సాధారణ కార్యకర్త నుంచి మొదలు బీజేపీ పెద్దలు ప్రధాని నరేంద్ర మోడీ వరకు మద్దతు ఇచ్చినా ఎందుకు జాప్యం జరుగుతుందన్నారు. 2014 ఎన్నికల్లో కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పి నేటికీ పార్లమెంటులో బిల్లు పెట్టకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైన బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకొని ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కలిపించలని విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో కిషన్ రెడ్డి ఇంటి ముట్టడి నుండే ఉద్యమం ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నేత పోతగల్లా లింగం మాదిగ, మాదిగ ఉద్యోగుల సమాఖ్య తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెబార్తి యాదగిరి, గజ్వేల్ మండల అధ్యక్షులు సళ్ల శ్రీనివాస్, నాయకులు ఉప్పరి పల్లి నాగభూషణం, బెల్లీ శ్యామల, ఎమ్మార్పీఎస్ గజ్వేల్ మండల ఇంచార్జి ఉబ్బిని ఆంజనేయులు మాదిగ తదితులున్నారు.

అభ్యంతరం చెప్పినా..అధికారులు ధృవీకరిస్తున్నారు

- తహసీల్ వద్ద స్థానికుడు ఉప్పులేటీ బాబు నిరసన
- జీవో 58,59 అక్రమార్కులకు వరంగా మారిందని ఆరోపణ



నవతెలంగాణ-బెజ్జంకి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగుబలహీన వర్గాల ప్రజల కోసం తీసుకువచ్చిన జీవో 58,59 అక్రమార్కులకు వరంగా మారిందని స్థానికుడు ఉప్పులేటీ బాబు ఆరోపించారు.గురువారం మండల కేంద్రంలోని తహసీల్ వద్ద అధికారుల తీరుపై ఉప్పులేటీ బాబు అభ్యంతర దరఖాస్తుతో నిరసన తెలిపారు. అధికారులకు దరఖాస్తులదారులు సమర్పించినా దరఖాస్తులపై పలువురు అభ్యంతరం చెప్పినా పట్టించుకోకుండా ధృవీకరిస్తున్నారన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ భూములను ఆక్రమించి ఇండ్ల నిర్మాణాలు చేపట్టి, పట్టాలు చేసుకుంటున్న అక్రమార్కులకు అధికారులు అండగా నిలుస్తున్నారన్నారు. సంబంధిత జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి జోవో 58, 59 యందు దరఖాస్తులు చేసుకున్న దరఖాస్తులదారులు, అధికారుల అండతో పట్టాలు చేసుకున్న వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని బాబు విజ్ఞప్తి చేశారు.

నూతన ఎస్ఐగా వి.గంగరాజు

- బాధ్యతలు అప్పగించిన ఎస్ఐ మహేందర్





నవతెలంగాణ-దుబ్బాక రూరల్

తాజాగా సిద్దిపేట జిల్లాలో భారీగా ఎస్ఐలు బదిలీలు అయిన సంగతి అందరికీ తెలిసిందే. అయితే సిద్దిపేట జిల్లా నూతన అక్బర్ పేట్ భూంపల్లి మండల ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న వి. గంగరాజు దుబ్బాక పోలీస్ ఠాణాకు బదిలీ అయ్యారు. దుబ్బాకలో ఎస్ఐగా పని చేస్తున్న బత్తుల మహేందర్ హైదరాబాద్ సైబర్ సెక్యూరిటీ బ్యూరోగా బదిలీ కాగా గురువారం నూతన దుబ్బాక ఎస్ఐ గా వి.గంగరాజుకు బత్తుల మహేందర్ బాధ్యతలను అప్పగించారు. అంతకు ముందు దుబ్బాక సీఐ మున్నూరు కృష్ణను నూతన దుబ్బాక ఎస్ఐగా గంగరాజు మర్యాద పూర్వకంగా కలిసి పూర్తి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన దుబ్బాక ఎస్ఐగా వి.గంగరాజు విలేకరులతో మాట్లాడారు. గత కొన్ని రోజులుగా మండలంలో కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు, చెరువులు, కుంటలు పొంగిపొర్లుతున్నాయి. కావున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే తప్ప ఇండ్ల నుంచి ప్రజలు బయటకు రావొద్దని కోరారు. విపత్కర పరిస్థితుల్లో డయల్ 100 లేదా పోలీస్ కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేయాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణకు మండల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు సహకరించాలన్నారు.

వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

దుబ్బాక మండలంలో గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి తెలిపారు. గురువారం దుబ్బాక మండల కేంద్రంలో వారు మీడియాతో మాట్లాడారు. మండలంలోని పలు గ్రామాల్లో వర్షాల వల్ల పాత ఇల్లు కూలినట్లయితే వెంటనే ఆయా గ్రామాల సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజలు పాత, శిథిలావస్థకు చేరిన ఇళ్లల్లో ఉండడం క్షేమం కాదన్నారు. గ్రామాల్లో చెరువులు, కుంటలు పొంగిపొర్లుతుండడంతో ప్రజలు ఎవరు బయటకు రావద్దని సూచించారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు అధికారులు సహాయ చర్యల నిమిత్తం అందుబాటులో ఉన్నారని ఆదేశించారు.

నవతెలంగాణ-సిద్దిపేట రూరల్

గత కొద్ది రోజుల నుంచి కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలు జాగ్రత్తగా ఉండాలి అని ఎస్సై కిరణ్ రెడ్డి అన్నారు . గురువారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని రాఘవపూర్, ఇంద్రగూడెం, రావు రుకూల, పెద్ద చెరువుల పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా చెరువులన్నీ నిండి మత్తడి దూకుతున్నాయని రోడ్లపైకి వర్షం నీరు వచ్చి చేరింది కాబట్టి ప్రయాణం చేయవద్దని అన్నారు . రైతులు పొలాల వద్దకు వెళ్లేటప్పుడు కరెంటు స్తంభాలు వైర్లను ఎవరు ముట్టుకోవద్దని అన్నారు. వైస్ ఎంపీపీ శేరిపల్లి యాదగిరి, గ్రామ సర్పంచులు నీరటి కవిత రవీందర్ ,రమేష్ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

నవ తెలంగాణ - సిద్దిపేట



వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పాత ఇండ్లలో ఉండేవారు జాగ్రత్తగా ఉండాలని 18వ వార్డు బీఆర్ఎస్ నాయకులు శేఖర్, అంజిలు ప్రజలకు సూచించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఎట్టి పరిస్థితుల్లో ఉండరాదని తెలుపుతూ, మంత్రి హరీశ్ రావు సహకారంతో గృహలక్ష్మి పథకం అర్హులు అయినా వారికి ఇప్పిస్తామని తెలిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు మోతేమల్లికార్జున్, యూత్ అధ్యక్షులు గొలుసుల హనుమంతు, బుముపల్లి కరుణాకర్ , బొమ్మల శీను, కిరాణా షాప్ శీను పాల్గొన్నారు.

నవతెలంగాణ -సిద్దిపేటరూరల్





వర్షాల ప్రభావంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని వైస్ ఎంపీపీ యాదయ్య అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు గ్రామస్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రేకుల షెడ్లలో శిథిలావస్థకు చేరుకున్న ఇళ్లలో నివాసం ఉండరాదని అన్నారు. భారీ వర్షాల కారణంగా చెరువులు కుంటలు నిండి ముత్తడి దుంకుతున్నాయని ప్రజలు ఎవరు కూడా బయటకు వెళ్లొద్దని అన్నారు. పొలాల్లో పని చేసే రైతులు సెల్ ఫోను వాడొద్దని రోడ్డుపైన నీళ్లు నిలవడం వల్ల రహదారులు మూసుకుపోయాయని వాహనాలు మీద ప్రయాణం చేయకూడదని సూచించారు. ఏదైనా సమస్య ఏర్పడినప్పుడు వెంటనే అధికారులకు తెలపాలని అన్నారు.

చెరువులను తలపిస్తున్న వరి పొలాలు



నవతెలంగాణ-వెల్దుర్తి

గత మూడు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు పడుతుందడడంతో ఎక్కడ జనం అక్కడే ఉండిపోగా, అక్కడక్కడ రహదారులకు కయ్యలు పడి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వరి పొలాల్లో భారీగా నీరు చేరి నాట్లన్నీ నీట మునిగి చెరువులు కుంటలను తలపిస్తున్నాయి అక్కడక్కడ పాత పెంకుటిన్లు కూలిపోయాయి. అందులో ఉన్న కుటుంబీకులు నిరాశ్రయులై సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. చెక్ డ్యాంలు, చెరువులు, కుంటలలోనికి భారీగా నీరు చేరి అలుగు పోస్తున్నాయి. ఇలాగే మరో వారం రోజుల పాటు వర్షాలు కొనసాగితే అపార నష్టం కలిగే అవకాశాలు ఎక్కువ ఉంటాయని ప్రజలు వాపోతున్నారు. మండల పరిధిలో దామరంచ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న అక్కమ్మపల్లిలో ఇండ్ల మధ్యలో నుంచి పారుతున్న కాలువలలో నీటి ఉద్రిక్తత ఎక్కువై కాల్వపై ఏర్పాటు చేసిన తాత్కాలిక బ్రిడ్జి కొట్టుకపోయి రాకపోకలు స్తంభించాయి. అక్కమ్మపల్లికి చేరుకున్న తహసీల్దార్ నాగవర్ధన్ ఇరిగేషన్ అధికారులు పరిశీలించి మరమ్మతులు చేపడతామన్నారు.

చెరువులను తలపిస్తున్న డబుల్ బెడ్ రూం ఇండ్లు

కాంగ్రెస్ జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ డాక్టర్ సూర్యవర్మ

నవ తెలంగాణ-సిద్దిపేట

ప్రభుత్వం ఇచ్చిన డబుల్ బెడ్ రూం ఇండ్లు సక్రమంగా లేవని, ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, చెరువులని తలపిస్తున్నవని కాంగ్రెస్ జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ డాక్టర్ సూర్యవర్మ అన్నారు. గురువారం ఆయన సిద్దిపేట డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సందర్శించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా నాన్యత గా లేదని అన్నారు. వర్షకాలంలో ప్రతి ఒక్క ఇల్లు లోపలికి వాటర్ లీకేజీలు ఉన్నాయని, కుటుంబాలు షార్ట్ సర్క్యూట్ బారిన పడే అవకాశం ఉందని అన్నారు. వర్షాలు పడగానే ప్రాణాలు అర చేతిలో పెట్టుకొని ఉంటున్నారని అన్నారు. నాణ్యత లేని ఇల్లులు బీద ప్రజలకు ఇచ్చి, వారి జీవితాలతో చెలగాటం ఆడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ



కార్యక్రమంలో డీసీసీ ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి జంగోని శ్రీనివాస్, డీసీసీ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి మోతె కుమార్, నాయకులు రాజు, సిరాజ్, జావేద్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం



నవ తెలంగాణ-కొండపాక

పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని ఆయుర్వేద వైద్యాధికారిణి డాక్టర్ రజిని తెలిపారు. గురువారం మండలంలోని వెలికట్ట గ్రామంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షాకాల వ్యాధులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఔషధ మొక్కలతో చిన్న చిన్న చిట్కాలు ఉపయోగించే వ్యాధుల నిర్ణయం చేసుకోవాలని అన్నారు. వైద్య శిబిరంలో 132 మందికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయుష్ సిబ్బంది శివ, సంధ్య తదితరులున్నారు.

యాదగిరి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-జగదేవపూర్



జగదేవ్ పూర్ మండల పరిధిలోని అలిరాజ్ పేట్ గ్రామానికి చెందిన ఎర్ర యాదగిరి పెంకుటిల్లు అకాల వర్షంతో కూలిపోవడం జరిగింది. కాగా స్థానిక గ్రామ నాయకులు ఎంపిటిసికి రమ్యరవికి సమాచారం ఇవ్వడంతో గురువారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం కుటుంబానికి నగదు రూ.5,000 ఆర్థిక సహాయం అందించారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బాపురెడ్డి, మాజీ ఎంపిటిసి మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణ ,శ్రీనివాస్ రెడ్డి, రైతు సమన్వయ సమితి గ్రామ శాఖ అధ్యక్షులు సత్తి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ రెడ్డి, సురేష్ చారి,నర్సింహచరి, శ్రీను తదితరులు ఉన్నారు.

అబ్దుల్ కలాం చిత్రాన్ని చిత్రించి ఘన నివాళులు

నవ తెలంగాణ -గజ్వేల్



అణ్వస్త్ర పితామహుడుగా పేరు గాంచిన అబ్దుల్ కలాం వర్ధంతిని పురస్కరించుకుని సబ్బుబిళ్ల మీద అబ్దుల్ కలాం చిత్రాన్ని అద్భుతంగా చిత్రించి ఘన నివాళులు అర్పించారు. గజ్వేల్ పట్టణానికి చెందిన రాష్ట్రస్థాయి కళారత్న అవార్డ్ గ్రహీత, శ్రీరామకోటి భక్త సమాజం, వ్యవస్థాపక, అధ్యక్షుడు రామకోటి రామరాజు చిత్రీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావితరాలకు ఆదర్శప్రాయం అబ్దుల్ కలాం. పేపర్ బాయ్ గా కుటుంబాలనికి ఆసరాగా నిలిచి రాష్ట్రపతి స్థాయికి ఎదిగారు. ఆయనో భారతరత్న, ఆయానో రాష్ట్రపతి, ఆయనో రచయిత. ఖురాన్ అంటే అభిమానం, భగవత్‌గీత అంటే మమకారం. ఇలాంటి మహోన్నతమైన మానవతావాది. ఇవాలా దేశం మొత్తం గుర్తు చేసుకుంటుందన్నారు. మన జననం ఓ సాధారణమైనదే కావొచ్చు కానీ మరణం మాత్రం ఒక చరిత్రను సృష్టించేదిగా ఉండాలన్న ఆయన మాటలు మర్చిపోలేని అన్నారు.

రైతు శ్రేయస్సే మోడీ ప్రభుత్వం ధ్యేయం

బీజేపీ జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్ రెడ్డి

నవ తెలంగాణ - సిద్దిపేట



రైతు శ్రేయస్సే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ధ్యేయమని భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్ మీటింగ్ ను పట్టణంలోని గణేష్ ట్రేడర్స్ వద్ద పార్టీ శ్రేణులతో కలిసి ఆయన వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.1.25 లక్షల కిసాన్ సమృద్ధి కేంద్రాలను ప్రధాని ఆవిష్కరించి జాతికి అంకితం చేయడం దేశానికి గర్వకారణం అన్నారు. కిసాన్ సమృద్ధి కేంద్రాలు అంటే రైతు సేవా కేంద్రాలని, ఈ సేవా కేంద్రాల వలన రైతులకు ప్రయోజనాలు లభిస్తాయన్నారు. రైతులకు అవసరమైన పనిముట్లు, ఎరువులు, విత్తనాలు ఒకే దగ్గర దొరుకుతాయని తెలిపారు. భూసార పరీక్షలు, సీడ్ పరీక్షలు నిర్వహించి రైతులు ఏ రకం పంటలు వేయాలో, ఎటువంటి ఎరువులు వాడాలో ఈ రైతు సేవా కేంద్రాలు తెలియజేస్తాయని వివరించారు. యూరియా గోల్డ్ పేరిట సల్ఫర్ కోటెడ్ యూరియా ఎరువులను కూడా ప్రధాని ఆవిష్కరించారని తెలిపారు. రూ. 17 వేల కోట్లు కిసాన్ సమ్మాన్ నిధులు కూడా ప్రధాని విడుదల చేసారని, రాష్ట్రంలో 21 లక్షల మంది రైతులు కిసాన్ సమ్మాన్ నిధి కింద లబ్ధి పొందుతున్నారని చెప్పారు. ఎరువులు విత్తనాలపై కేంద్రం భారీ సబ్సిడీ భరిస్తూ రైతులకు తక్కువ ధరకే అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు విద్యాసాగర్, రాంచంద్రరావు, ఉపేందర్ రావు, శివకుమార్, నరసింహారెడ్డి, గోనె మార్కండేయులు, తోడుపునూరి వెంకటేశం, యాదమల్లు, బైరి శంకర్, శ్రీనివాస్, అరుణ రెడ్డి, పద్మ, సుగుణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలకు మరిన్ని నిధులు మంజూరు చేయాలి



నవతెలంగాణ-గజ్వేల్ : గజ్వేల్ నియోజకవర్గంలోని గ్రామపంచాయతీలకు మరిన్ని నిధులు మంజూరు చేయాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత బివి రావు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు ప్రత్యేక దృష్టితో గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుందన్నారు. కొన్ని గ్రామాలకు రోడ్లు లేవని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ మూడోసారి కూడా గజ్వేల్ నుంచి గెలుపొందుతారని ఆయన చెప్పారు. ప్రతిపక్షాలకు డిపాజిట్లు దక్కవు అన్నారు. ప్రతి గ్రామంలో మోడల్ పాఠశాలలు, అంగన్వాడి భవనాలు, వైకుంఠధామాలు, రోడ్లు పూర్తిదశలో నిర్మాణం చేయాలని ఆయన కోరారు. గజ్వేల్ నియోజకవర్గం 9 సంవత్సరాలు అనేక అభివృద్ధి జరిగిందని మరింత అభివృద్ధి జరగాలంటే మూడోసారి కూడా ముఖ్యమంత్రి ఇకనుండి పోటీ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రైతు సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు.

రైతు బీమాకు వివరాలను నమోదు చేసుకోవాలి

నవ తెలంగాణ-కొండపాక



రైతు బీమా కోసం రైతులు దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ శాఖ గజ్వేల్ డివిజన్ సహా సంచాలకులు బాబు నాయక్ రైతులకు సూచించారు. గురువారం కుకునూరుపల్లిలో బీమా నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. మండలంలో ఇంకా నమోదు చేసుకొని వారి పేర్ల జాబితాను గ్రామపంచాయతీ వద్ద వేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారిని ప్రియదర్శిని తదితరులున్నారు.

నిరుపేద కుటుంబాలకు ప్రజాహిత ఫౌండేషన్ చేయూత

నవ తెలంగాణ-రాయపోల్



నిరుపేద కుటుంబాలకు సేవ చేయడమే లక్ష్యంగా ప్రజాహిత ఫౌండేషన్ పనిచేస్తుందని రాయపోల్ వైస్ ఎంపీపీ రాజిరెడ్డి అన్నారు. గురువారం రాయపోల్ మండలం రామారం గ్రామంలో వర్షాలతో ఇబ్బందులు పడుతున్న పురి గుడిసె కుటుంబాలకు టార్పలీన్ కవర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మామిడి మోహన్ రెడ్డి ప్రజాహిత ఫౌండేషన్ ద్వారా దుబ్బాక నియోజకవర్గంలో నిరుపేద పేద ప్రజలకు మేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ఆయన ఆదేశాల మేరకు రామారం గ్రామంలోని విస్తారంగ కురుస్తున్న వర్షాలకు పెంకుటిల్లు,పూరిగుడిసెల కుటుంబాలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని అలాంటి కుటుంబాలకు చేయూతనివ్వడానికి ప్రజాహిత ఫౌండేషన్ మోహన్ రెడ్డి ఆదుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ మురళి గౌడ్, సురేష్, చంద్రం, స్వామి, ప్రశాంత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.